మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
శుక్రవారం - 25 - జూలై - 2025 : పేజీలు 12

## అహుడా పనులను వేగవంతం చేయాలి

### జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ



**అనంతపురం, కలెక్టరేట్ జులై 24 మనం న్యూస్ :** అహుడా పరిధిలో ఉన్న పెండింగ్ పనులను సత్వరమే వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు.గురువారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో

మిగతా 2లో

## గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం పరిశీలన

- జాతీయ కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో అధికారులకు కలెక్టర్ సూచనలు
- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



మిగతా 2లో

## బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అనంతపురం జులై 24 మనం న్యూస్ ప్రతినిధి:** క్రీడల్లో బీసీ హాస్టళ్ల విద్యార్థులు రాణించేలా ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను శాప్ చైర్మన్ రవి నాయుడు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ హాస్టళ్లలో క్రీడా వసతుల కల్పనపై ఇరువురు చర్చించారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు ఎంతో అవసరమ న్నారు. తల్లిదండ్రులకు, ఇంటికి దూరంగా ఉండే విద్యార్థులకు క్రీడలు ఎంతో ఉపశమనం కలిగిస్తూ మానసిక ఒత్తిడిని దూరం చేస్తాయన్నారు. అదే సమయంలోక్రీడల్లోసత్తాచాటే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.ఈ నేపథ్యంలో, బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లో క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు. ఇప్పటికే స్పోర్ట్స్ కిట్లు విరివిగా అందజేస్తూ, మండల, జిల్లా, జోనల్, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎందరో విద్యార్థులు పలు క్రీడల్లో సత్తా చాటుతున్నారన్నారు. టెన్త్, ఇంటర్ ఫలితాల్లో

మిగతా 2లో

## వివాదాస్పదంగా దేవాదాయ శాఖ

*అనంతపురం జిల్లాలో నిత్యం హుండీల అక్రమాలు వెలుగు చూసే కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి ఆలయం జిల్లాలో దేవాదాయశాఖ అధికారుల అలసత్వం, అవినీతిని అద్దం పట్టేది. అయితే తాజాగా గుగుడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాలు ముగిసిన అనంతరం భక్తులు సమర్పించిన కానుకల హుండీ మాయమైనట్లు ప్రచారం జరుగుతుండడంతో జిల్లాలో దేవాదాయ శాఖ తీరు అత్యంత వివాదాస్పదంగా తయారయింది. కసాపురం ఆలయంలోని హుండీల నుంచి భక్తులు వేసిన డబ్బులను బయటకు తీయడానికి పాడవాటి కర్రకు బబల్గం అతికించి అక్కడ సిబ్బంది డబ్బులను బయటికి తీసిన ఉదంతం ఒక ఎత్తు అయితే, గూగూడు లో హుండీనే మాయం అయినట్లు ప్రచారం జరగడం జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. మరోచోట బ్రహ్మోత్సవాల సందర్భంగా గుడికి సున్నం, రంగులు, పచ్చని పందిళ్లు, లైటింగ్ డెకరేషన్ కాంట్రాక్ట్ పొందిన వ్యక్తి నుంచి అక్కడి ఈవో పెద్ద ఎత్తున మామూలు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ అక్రమాలపై కూడా త్వరలో పూర్తి వివరాలతో పాఠకులకు మరో కథనం అందించే ప్రయత్నం చేస్తాం.*



✦ గూగూడులో హుండీ మాయం ప్రచారంతో దెబ్బతింటున్న భక్తుల మనోభావాలు ✦ ఈవోల తీరుపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు
✦ కసాపురం తరువాత అత్యంత వివాదాస్పదంగా మారిన గూగూడు

**అనంతపురం జూలై 24 మనంన్యూస్ :** అనంతపురం జిల్లాలోని నార్పల మండలం గూగుడు కుల్లాయి స్వామి మొహరం వేడుకలకు కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి లక్షల సంఖ్యలో భక్తులు వస్తారు. కుళాయి స్వామి, ఆంజనేయ స్వామి దర్శనం అనంతరం భక్తులు మొక్కుబడుల కింద వెండి, బంగారం, డబ్బులు స్వామివారికి సమర్పిస్తారు. భక్తులు ఇచ్చే కానుకలనుసేకరించడానికిఆలయ నిర్వా హకులు, దేవాదాయశాఖ ప్రత్యేక హుండీలను ఏర్పాటు చేస్తారు. భక్తులు గూగూడు కుల్లాయి స్వామినీ అత్యంత పవిత్రంగా భావిస్తారు. భక్తిశ్రద్ధలతో ముడుపులు సమర్పించుకుంటారు. అయితే నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికా రులకు స్వామివారి సొమ్మును కాచేసేందుకు దుర్బుద్ధి పుట్టిందనే ప్రచారం విపరీతంగా జరిగింది. ఇందులో భాగంగానే ఒక హుండీని మాయం చేశారని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో జిల్లా స్థాయి అధికారులు కూడా అక్కడికి వెళ్లి విచారణ జరిపారు. ఈవో కూడా

మిగతా 2లో

### అంతా నా ఇష్టం... నేను చెప్పిందే చట్టం..

## వాల్టా యాక్ట్ పై అవగాహన లేని తహసిల్దార్

○ 40 సంవత్సరాలు క్రితం వేసుకున్న బోరుని సీజ్ చేస్తానని బెదిరింపు ○ నెల క్రితం నూతనంగా బోరు వేసుకున్న రైతుకి సహకారం



**అనంతపురం జూలై 23 మనంన్యూస్ :** ఆమె ఒక మండలానికి తహసిల్దారు రాష్ట్ర ప్రభుత్వం చేసే చట్టాలను అమలు చేసే అధికారిని. చట్టాలను అమలు చేయకపోగా న్యాయం చేయాల్సిన రైతుకు బెదిరింపులు. ఇది ఒక తహసిల్దార్ వ్యవహార శైలి, వివరాల్లోకి వెళితే పామిడి మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన తలారి నాగార్జునకు అక్క జాంపల్లి రెవిన్యూ గ్రామంలో సర్వేనెంబర్ 70 సిలో 1-57 సెంట్లు సాగు భూమి ఉంది. ఈ సాగు భూమిలో గత 40 సంవత్సరాల క్రితం వ్యవసాయ బోరు వేసుకొని పంటలు సాగు



చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ భూమి తప్ప తన కుటుంబానికి ఎటువంటి ఆధారం లేదు. అయితే గత నెల క్రితం తన ప్రక్కన పొలం రైతు గుజ్జల పరమేష్ పక్కనే బోరు వేయడం జరిగింది. పరమేష్ జనరేటర్ సహకారంతో బోరుబావిలో నీటిని తోడుస్తుండగా నాగార్జున బోరుబావిలో నీరు రావడం లేదు. పక్కనే బోరు వేయడంతో ఇతని బోరుకు అతని బోరుకు సూట్ కావడం వలన నా బోరులో నీళ్లు రావడంలేదని నాగార్జున స్థానిక తహసిల్దార్ కి ఫిర్యాదు చేశాడు. వాల్టా చట్టం ప్రకారం బోరుకి బోరు కి కనీసం 200 మీటర్లు దూరం ఉండాలి. అయితే చట్టాన్ని తుంగలో తొక్కిన పక్క రైతు దౌర్జన్యంగా బోరు వేసి జనరేటర్ సహాయంతో రోజు నీటిని తోడేస్తున్నాడు. గత 40 సంవత్సరాలుగా

మిగతా 2లో

## చంద్రబాబు షూరిటీ వెన్నుపోటు గ్యారంటీ అని మళ్లీ ప్రూవ్ అయ్యింది

- చంద్రబాబు షూరిటీ మోసం గ్యారెంటీ
- – రీకాలింగ్ చంద్రబాబూస్" మ్యానిఫెస్టో ఆవిష్కరణ
- ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే.. ఆంధ్రాని అమ్మేయాలని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పడం దురదృష్టకరం
- జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్

**పరిగి జూలై 24 మనంన్యూస్ :** ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు, అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూ..రీకాలింగ్ చంద్ర బాబూస్ మ్యానిఫెస్టో.. చంద్ర బాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 5 వారాల బృహత్తర కార్యక్రమం.. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టారు.దీనికి సంబంధించి క్యూఆర్ కోడ్ కూడ ఆవిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో



## వివాదాస్పదంగా దేవాదాయ శాఖ

ఇటువంటిది ఏమీ జరగలేదని స్పష్టం చేస్తున్నారు. అయినా కూడా హుండీ మాయం అయిందనే ప్రచారం జరుగుతూనే ఉంది. గతంలో కసాపురం హుండీల అక్రమాలు జిల్లా ప్రజలు, భక్తులు మరువక ముందే గూగుడు కుల్లాయి స్వామి ఆలయంలో హుండీ మాయమైనట్లు ప్రచారం జరగడం దేవాదాయ శాఖలోని అధికారులు, ఉద్యోగుల అక్రమాలకు అద్దం పడుతుంది. అయితే గూగుడు ఆలయంలో ఉండి మాయం కాలేదని ఆర్డిఓ కేశవ నాయుడు గురువారం విలేకరుల సమావేశంలో వివరించారు. ఇది ఇలా ఉండగా, జిల్లాలోని ఒక ప్రముఖ ఆలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా కూడా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. పూర్తి వివరాలతో బ్రహ్మోత్సవాలు జరిగిన ప్రముఖ ఆలయం పేరు, అక్కడ బ్రహ్మోత్సవాల కోసం తాత్కాలిక ఏర్పాట్లను చేసిన కాంట్రాక్టర్ పేరు, కాంట్రాక్టర్కు చెల్లించిన మొత్తము, రథము నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై పూర్తి వివరాలతో త్వరలో మరొక కథనం పాఠకులకు అందించే ప్రయత్నం చేస్తాం.

## బీసీ హాస్టళ్లలో క్రీడలకు ప్రోత్సాహం

అత్యుత్తమ ఫలితాలు సాధిస్తూ, క్రీడల్లోనూ రాణిస్తున్నారన్నారు. బీసీ హాస్టళ్ల విద్యార్థులకు శాప్ కూడా సహకారమందిస్తే, దేశం గర్వించే క్రీడాకారులను అందించే అవకాశం కలుగు తుందన్నారు. ఇండోర్, అవుట్ డోర్ స్పోర్ట్స్ కిట్లు అందజేయాలన్నారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే బీసీహాస్టల్ విద్యార్థులకు శాప్ తరపున అండగా నిలుస్తామన్నారు. బీసీ హాస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లల్లో క్రీడల అభివృద్ధికి తమవంతు సాయ మందిస్తామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, ఎంజేపీ స్కూల్స్ కార్యదర్శి మాధవీలత పాల్గొన్నారు.

## అంతా నా ఇష్టం... నేను చెప్పిందే చట్టం..
## వాల్టా యాక్ట్ పై అవగాహన లేని తహసిల్దార్



బోరు నీటితో పంటలు పండిస్తున్న నాగార్జున పంటలు ప్రస్తుతం ఎండుతున్నాయి. ఈ విషయంపై పలుదఫాలుగా స్థానిక తహశీల్దార్కి ఫిర్యాదు చేసిన ఆమె సమస్య పరిష్కరించకపోగా, ఫిర్యాదు చేసిన రైతుపై తన ఆగ్రహం వ్యక్తం చేస్తూ నీ బోరునే సీజ్ చేస్తాను అంటూ బెదిరిస్తోందని రైతు నాగార్జున మనకు తెలియజేశాడు. ఇప్పటికైనా స్థానిక తహశీల్దారు స్పందించి వాల్టా చట్టాన్ని అమలు చేసి, తనకు న్యాయం చేయాలని రైతు నాగార్జున డిమాండ్ చేస్తున్నాడు.

## జాతీయ అవార్డు గ్రహీతకు సన్మానం

### షిరిడి సాయిబాబా సేవా సమితి



**ధర్మవరం జులై 24 మనంన్యూస్** : పట్టణంలోని చేనేత కళాకారుడు, ప్రముఖ చీరల డిజైనర్ జుజారు నాగరాజుకు జాతీయ అవార్డు ప్రకటించిన సందర్భంగా గురువారం పట్టణంలోని షిరిడి సాయిబాబా దేవాలయంలో జుజారు నాగరాజు దంపతులను శిరిడి సాయిబాబా సేవా సమితి వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమం లో సమితి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి రామలింగయ్య, ఉప కార్యదర్శి నాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ జుజారు నాగరాజు జాతీయ అవార్డును పొందడం దేశానికి, రాష్ట్రానికే గర్వకారణం అన్నారు. రాబోవు కాలంలో మరిన్ని అవార్డులు పొందాలని వారు ఆకాంక్షించారు.

## చంద్రబాబు షూరిటీ వెన్నుపోటు గ్యారంటీ అని మళ్లీ ప్రూవ్ అయ్యింది

భాగంగా పరిగి మండల కేంద్రంలోని విట్టాపల్లి, పి.నరసాపురం, బిందు నగర్, మారుతి నగర్, మోద పంచాయితీల లో మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఉషాశ్రీచరణ్ ఆధ్వర్యంలో పరిగి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి "బాబు షూరిటీ వెన్నుపోటు గ్యారంటీ" క్యూ ఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ చేశారు..ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి "రికాలింగ్ చంద్రబాబు" మేనిఫెస్టోను ప్రతి ఒక్కరికి వివరించి వారికి చేర్చేలా కార్యక్రమం చేపట్టాలని మాజీ మంత్రి ఉష శ్రీ చరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ... చంద్రబాబు షూరిటీ వెన్నుపోటు గ్యారంటీ అని మళ్లీ ప్రూవ్ అయ్యిందని, ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయాలంటే.. ఆంధ్రాని అమ్మేయాలని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పడం దురదృష్టకరమని,అన్నీ నేనే కనిపెట్టానని చెప్పుకునే



చంద్రబాబు.. ఆడబిడ్డ నిధి పథకానికి డబ్బుల కోసం సంపద సృష్టించలేదా...? అని, ప్రజలను మోసం చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు మించిన ఘనుడు ఎవరూ లేరని, ఎన్నికల న హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని మరిచారని, కూటమి పాలన ఏర్పాటై 13 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలను మాత్రం బాబు అమలు చేయలేదని, వీటిపై ఇంటింటా వైకాపా నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని,. రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగుతుందని,రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందని,శాంతిభద్రతలు పూర్తిగా లోపించాయని,. వైకాపా నాయకులను కార్యకర్తలను వేధించడమే కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందని,ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి చంద్రబాబు నాయుడు మీకు ఎంత అప్పు ఉన్నారో చూడవచ్చు అని, చంద్రబాబు నాయుడు ప్రజలకు దొంగ హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, మన జగనన్న ప్రతి ఒక్క నాయకుని కార్యకర్తని రాబోయే రోజుల్లో గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం పరిశీలన



**పుట్టపర్తి, జూలై 24 మనం న్యూస్** : గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం ఎనిమిది రోజుల పాటు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టనుంది. ఈ నేపథ్యంలో సంబంధిత వివరాలను బృందానికి సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం, మినీ కాన్ఫరెన్స్ హాలు నందు..కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి పథకం అమలుపై జాతీయ కేంద్ర బృందం సభ్యులు దయాకర్ రెడ్డి, చూడామని రెడ్డి..లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జాతీయ కేంద్ర బృందం సభ్యులు ఈ నెల 25 నుండి ఆగస్టు 1వ తేదీ వరకు అమరాపురము, గాండ్లపెంట , రామగిరి మూడుమండలాల్లో 8 గ్రామ పంచాయితీల్లో జాతీయస్థాయి కేంద్ర బృందం పర్యటించి గ్రామీణాభివృద్ధి పనులను లబ్ది దారులతో సమావేశమై, ప్రత్యక్షంగా పరిశీలించనున్నట్టు తెలిపారు. ప్రధానంగా ఉపాధి హామీ పనులు, పెన్షన్ పంపిణీ,మహిళాసంఘాల పనితీరు, హౌసింగ్, వాటర్షెడ్, గ్రామ పంచాయతీ పనితీరు మొదలైన అంశాలపై ఈ బృందం దృష్టిసారించనుందని తెలిపారు. ఈనేపథ్యంలో సంబంధితశాఖాధికారులు తమశాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాలపై పూర్తి సమాచారం అందించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డ్వామా, డిఆర్డీఏ, హౌసింగ్ పీడీలు నర్సయ్య, విజయ ప్రసాద్, వెంకట నారాయణ, డిపివో సమత తదితరులు పాల్గొన్నారు.

# అహుడా పనులను వేగవంతం చేయాలి

అహుడా చైర్మన్ టి.సి. వరుణ్ తో కలిసి అహుడా పని తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న ఎం.ఐ.జి లేఅవుట్ల భూముల సేకరణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పెండింగ్ పనులను పరిశీలించి,అవసరమైనమేరకుతక్షణచర్యలుతీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇళ్ల నిర్మాణం అనంతరం ప్రజలు నివసించడానికి అనువైన మౌలిక సదుపాయాలు అందించగలిగే భూములను గుర్తించాలని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని పెనుగొండ, ధర్మవరం, మడకశిర, గుత్తి, కూడేరు, కోడూరు, కందుకూరు ప్రాంతాల్లో లేఅవుట్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టంగా పేర్కొన్నారు. ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, ఇంజనీరింగ్ పనులు, ప్రభుత్వ- ప్రైవేటు భూసేకరణలపై ఇంజనీరింగ్ తదితర విభాగాల అధికారుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్లాట్ల కేటాయింపులో పారదర్శకంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నగర కేంద్రాలకు దగ్గరగా ఉన్న అభివృద్ధి చేయదగిన నాణ్యమైన భూములపై అధికారులు దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ, ఇతర ప్రాథమిక సదుపాయాలతో కూడిన ప్లాన్లను సిద్ధం చేసుకోవాలని ఇన్చార్జి కలెక్టర్ సూచించారు. పనులను పూర్తి చేయడంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తామని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అధికారులకు తెలిపారు. అహుడా సెక్రటరీ రామకృష్ణారెడ్డి, ప్లానింగ్ అధికారి ఇషాక్, ఈఈ దుష్యంత్, జె.పి.ఓ హరీష్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరిటాల శ్రీరామ్ సరికొత్త ప్రయత్నం

- మీ సమస్య-మా బాధ్యత కార్యక్రమానికి శ్రీకారం
- నేటి నుంచి ధర్మవరం సచివాలయాల పరిధిలో గ్రీవెన్స్
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీరామ్ విజ్ఞప్తి



**ధర్మవరం జులై 24 మనంన్యూస్** : ప్రజా సమస్యల పరిష్కారం కోసం ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమం ధర్మవరం నియోజక వర్గంలో విజయవంతంగా సాగుతోంది. ఇప్పటికే సత్యసాయి జిల్లాలో ధర్మవరం అగ్రస్థానంలో ఉంది. ఈ నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహించాలని శ్రీరామ్ నిర్ణయం తీసుకున్నారు. ప్రతి సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు పలు విభాగాల అధికారులను కూడా భాగస్వామ్యం చేయనున్నట్లు చెప్పారు. మొదట ధర్మవరం నియోజకవర్గంలో ప్రతి రోజు నాలుగు సచివాలయాల పరిధిలో గ్రీవెన్స్ నిర్వహించనున్నారు. అన్ని చోట్ల శ్రీరామ్ స్వయంగా పాల్గొనబోతున్నారు. ముందుగా శుక్రవారం 7, 8వ వార్డులలో గ్రీవెన్స్ ప్రారంభించనున్నారు. పట్టణంలోని శివానగర్ లో ఉన్న శివాలయంలో శ్రీరామ్ ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఏడు కొళాయిల పార్కు వద్ద ప్రజల నుండి అర్జీలు స్వీకరించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ధర్మవరం పట్టణంతో పాటు మిగిలిన నాలుగు మండలాల్లో కూడా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి రూరల్ మండల నాయకులతో శ్రీరామ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆ రోజు మనం ప్రతి ఇంటికీ వెళ్లి ఓట్లు అడిగామని.. ఈ రోజు ప్రజల సమస్యలు తీర్చాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని ఈ సందర్భంగా నాయకులకు శ్రీరామ్ సూచించారు. మన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను కూడా మనం పట్టించుకోకపోతే ప్రజలు ఇబ్బందులు పడతార న్నారు. మనం ఏ సచివాలయం పరిధిలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నా మన్నది ముందే ఆటోల ద్వారా చాటింపులు వేయించాలన్నారు. వీలైనంత ఎక్కువ మంది జనాల నుంచి అర్జీలు స్వీకరించాలన్నారు. రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలు పక్కన పెట్టి.. మన నియోజకవర్గంలో మనం ఎంత వరకు ప్రజల సమస్యలు తీర్చగలమన్నది చూడాలన్నారు. ఇది ప్రజలకు, మనకు మధ్య బంధాన్నిమరింతపెంచుతుందని శ్రీరామ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్తఇందులోభాగస్వామ్యులు కావాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజలు కూడా దీనిని సద్వినియోగం చేసుకుని, సమస్యలకు పరిష్కారం పొందాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు.

# ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడం ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వం ఆడపిల్లలకు ఎలాంటి ఆపద, అఘాయిత్యాలు జరగకుండా ప్రభుత్వం అండగా ఉంది
- ఆడపిల్లలు, మహిళలు భద్రత, చట్టాలు, హక్కుల పై అవగాహన పొంది ఉండాలి
- ఆడపిల్లలు మోసపోకుండా తెలివిగా ఉండాలి
- సెల్ ఫోన్ వాడకంలో జాగ్రత్త వహించి, టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలి
- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ




**పుట్టపర్తి జూలై 24 మనంన్యూస్ :** ఆడపిల్లలు, మహిళలకు చెందిన చట్టాలు, హక్కులు హక్కులపై అవగాహన ఉండి తెలివిగా మసలుకోవాలని, పొరపాట్లకు తావివ్వక ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు.గురువారం స్థానిక సాయి అరామం ఫంక్షన్ హాల్ నందు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళల సంక్షేమం, భద్రత, మరియు హక్కుల పై జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రార్థన గీతంతో కార్యక్రమం ప్రారంభమైంది. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ తో పాటు జిల్లా ఎస్పీ వి.రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, మహిళా డి.ఎస్.పి ఆదినారాయణ, డీఈవో కృష్ణయ్య, ఎస్ ఎస్ ఏ పి ఓ దేవరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ రాయపాటి శైలజ తొలుత స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిత్ర ప్రదర్శన ను తిలకించారు. అనంతరం మహిళల రక్షణ, భద్రతా మరియు సాధికారత కోసం నేను సైతం అన్న ఫ్లెక్సీ పై సంతకాలు చేశారు. తదనంతరం ఆమె మాట్లాడుతూ ఆడపిల్లలు, మహిళలు భద్రత, చట్టాలు, హక్కుల పై అవగాహన పొంది ఉండి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా తెలివిగా తమకు తామే పరిష్కరించుకోవాలని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం మహిళల భద్రతకు అధిక ప్రాధాన్యతనిస్తూ ముందుకెళ్తోం దని అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి మహిళా చట్టాలపై సంపూర్ణ అవగాహన ఎంతో ముఖ్యమన్నారు. పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థినీలు ఇప్పటి నుండే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలతో పాటు మహిళా రక్షణ, భద్రత సాధికారత లపై చైతన్యవంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎప్పుడైనా ఎక్కడైనా ఒక ఘటన జరిగినప్పుడే కాకుండా వాటిని ముందస్తుగా నివారించడానికి చర్యలు తీసుకోవడం ముఖ్యమన్నారు. బాల్య వివాహాలు, గృహహింస, మహిళా ఉద్యోగుల వేధింపులు, మైనర్ బాలికలపై వేధింపులు, ఫిర్యాదులు వస్తున్నందున క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటిని నివారించడానికి కమిషన్ ద్వారా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. కాలేజీ అమ్మాయిలు శక్తి యాప్ ను తప్పక డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు. మహిళలకు ఏదైనా సమస్య ఎదురైతే ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. మోసపూరిత మాటలు నమ్మవద్దని, తమ భవిష్యత్తును నష్టపోకుండా చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుటకు సంకల్పించాలని అన్నారు. ముఖ్యంగా బాలికలు మహిళలు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తెలిసి తెలియక చెడు అలవాట్లకు లోనై జీవితాన్ని నాశనం చేసుకోకూడదని అన్నారు. సెల్ఫోన్ జీవితంలో ఒక భాగం అయిందని దానిని మంచిగా వినియోగించుకోవాలని అన్నారు. తెలిసి తెలియని వయసులో చెడు మంచి గ్రహించలేక చెడు ఆకర్షణలో పడి జీవితాలను అధోగణం చేసుకోకూడదని అన్నారు. తల్లిదండ్రులు వారి ఆడపిల్లలతోపాటు మగ పిల్లలకు కూడా బాధ్యతను తెలియజేయాలని అన్నారు. ఆడపిల్లలు ప్రతిక్షణం రక్షణలో ఉండే విధంగా ప్రవర్తించాలని అన్నారు. ఆడపిల్లలు శక్తి యాప్ ను తమ సెల్ ఫోన్లలో డౌన్లోడ్ చేసుకోవాలని, ఎలాంటి అనుమానం కలిగిన అందులో మెసేజ్ ను పంపడం చేయాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న ఘటనలు, అఘాయిత్యాలను ముందుగానే గ్రహించి సమస్య నుండి బయటపడే విధంగా ఉండాలన్నారు.అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రతకు అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని వాటిని గమనించి ఎలాంటి సమస్యను తెచ్చుకోకుండా బయటపడాలని అన్నారు. నేటి యువతకు సినిమాలపై ఎక్కువ ప్రభావం ఉన్నారని దూరంగా ఉండాలని, ప్రభుత్వం నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో పాల్గొని చైతన్యవంతులు కావాలని అన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు జరగకుండా కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అమ్మాయిలు చదువుపై ఆసక్తి చూపాలని, తొందరపాటు నిర్ణయాలు తీసుకుని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టుకోవద్దని సూచించారు. మహిళలు చదువుకున్నా కానీ గృహహింసకు పాల్పడడం శోచనీయమని అన్నారు. ఆడపిల్లలు, మహిళలు చిన్నారులపై అఘాయిత్యాలు జరగకుండా ముందుగా అరికట్టేందుకు రాష్ట్ర మహిళా కమిషన్ ద్వారా ప్రభుత్వ సహకారంతో పలు కార్యక్రమాలతో పాటు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. సమాజంలో ఆడ మగ తేడా లేకుండా పరస్పరం గౌరవించుకోవాలని అన్నారు.తదనంతరం పలువురు మహిళల నుండి అనేక సమస్యలతో కూడిన అర్జీలను మహిళా కమిషన్ చైర్ పర్సన్ కు అందించారు.జిల్లా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ మహిళల సంక్షేమం, భద్రత మరియు హక్కులపై అవగాహన కార్యక్రమం ఎంతో మంచిదని ఆడపిల్లలు మహిళలు ఇలాంటి అవగాహన కార్యక్రమాలలో పాలుపంచుకొని చైతన్యవంతులు కావాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున జిల్లాలో నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలు మహిళల భద్రత కొరకు ఈగల్ యాప్ టోల్ ఫ్రీ నంబరు 1972 ఏర్పాటు చేయడం జరిగిందని సమాచారం అందించిన వెంటనే తగు చర్యలు





తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. యువత చెడు కు అలవాటు పడి జీవితాలు నాశనం చేసుకోకుండా ఉండాలని ఉన్నతిగా చదువుకొని ఉన్నత స్థితికి వెళ్లాలని అన్నారు. భావి భారత పౌరులుగా తమ జీవితాలను మలుచుకోవాలని చెడు అలవాట్లకు లోనై ఆరోగ్యాలు పాడు చేసుకోకూడదని జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూతల్లిదండ్రులు తమ పిల్లలకు ఆడ మగ తేడా లేకుండా సమానంగా చూడాలని అన్నారు. ఆడపిల్లలు మగవారితో పాటు అన్ని పనులు చేయడం జరుగుతుం దని ఆడపిల్లలు అంతరిక్ష యాత్రను కూడా చేయడం జరిగిందని ఈ సందర్భంగా అన్నారు. సమస్య వచ్చిన ధైర్యంగా ఎదుర్కొనే శక్తిని సంపాదించుకోవాలని అది ఒక విద్య వల్లే వస్తుందని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా రక్షణ కొరకు అనేక కార్యక్రమాలను చేపట్టి అమలుచేస్తోందనివినియోగించుకోవాలనిఅన్నారు. తల్లి దండ్రులకు ఆడపిల్లలు బయటకు వెళ్లే ముందు ఫలానా చోటికి వెళుతున్నామని సమాచారం ఇచ్చి వెళ్లాలని, అలాగే వెళ్లిన తర్వాత కూడా సమాచారం అందించాలని అన్నారు. ఆడపిల్లలు మహిళలు చట్టాలు హక్కులపై తప్పక అవగాహన కలిగి ఉండాలని అన్నారు.అనంతరం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ " ఆపదలో ఉన్న మహిళలను ఆదుకోవడము ప్రభుత్వ ధ్యేయం" పోస్టర్ ను , " ది సేఫ్టీ నెట్ ప్రొటెక్టింగ్ చిల్డ్రన్ ఇన్ ది డిజిటల్ ఏజ్" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, పాఠశాల, కళాశాల విద్యార్థినిలు, వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన విజయవంతం చేయండి

– బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్

**పుట్టపర్తి జూలై 24 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా బిజెపి ముఖ్య నాయకుల సమావేశం ఈ రోజు జిల్లా కేంద్రంలో ఆర్ వి జె కళ్యాణమండపం నందు జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ఎమ్మెస్ పార్థసారథి, యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 31న రాష్ట్ర అధ్యక్షులు పివియన్ మాధవ్ జిల్లా పర్యటనలో భాగంగా పుట్టపర్తికి రానున్నారని, ఆయన పర్యటన జిల్లా బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్రంలో బలోపేతానికి రాష్ట్ర అధ్యక్షుడు జిల్లాల పర్యటన చేపడుతున్నారని, జిల్లాలో ఉన్న బూత్ స్థాయి కమిటీలతో క్రియాశీల సభ్యులతో ప్రత్యేక సమావేశం లో పాల్గొని పార్టీ విషాదశాన్ని నిర్దేశం చేస్తారని తెలియజేశారు. సమావేశ అనంతరం భగవాన్ శ్రీ సత్య



సాయిబాబా మహాసమాధుని దర్శించుకొని రోడ్డు మార్గం ద్వారా ఈమధ్య అమరుడైన జవాను మురళి నాయక్ కుటుంబాన్ని పరామర్శించి బెంగళూరు వెళ్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉత్తమ్ రెడ్డి మేడకుర్తి హరి రమేష్ రెడ్డి, సుదర్శన్ మేకల శ్రీనివాసులు జిల్లా ప్రధాన కార్యదర్శిలకు హరికృష్ణ గౌడ్ నెంబర్ సాకే ఓబులేష్ జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్ కోశాధికారి సురేంద్రబాబు సీనియర్ నాయకులు కత్తి రాజారెడ్డి కొండం రాజు, బాలగంగాధర్ జిల్లా కార్యదర్శి కుసుమ జయరాం, గాయత్రి రామాంజనేయులు పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్ బిజెపి నాయకులు మండల అధ్యక్షులు రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## మహిళా కమిషన్ చైర్ పర్సన్‌ను కలసిన పలువురు అధికారులు

**పుట్టపర్తి జూలై 24 మనం న్యూస్ :** ఒకరోజు పర్యటనలో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ పోలీసు మహిళ ఉన్నతాధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ గురువారం శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతి నిలయంలోని శాంతి భవనంలో శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరంసాయిఆరంభం వద్ద, మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా అధికారిని శ్రీదేవి,సోమందేపల్లి సిడిపిఓ శాంత లక్ష్మి, కదిరి సిడిపిఓ రాధిక, సూపర్వైజర్లు, కొండసాని రజిత, శుభ నాగరాణి, పుష్ప, పుట్టపర్తి పట్టణ సిఐ సునీత ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చమంద చేశారు. అనంతరం కొండ సాని రజితతనురచించినఒకకళరెండుకళ్ళు అనే పుస్తకాన్ని ఆమెకు బహుకరించారు. పుస్తకాన్ని ఆమె చూసి ఐసీడీఎస్ సూపర్వైజర్ రజితను అభినందించారు.



## చౌడేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేసిన ఎమ్మెల్యే కందికుంట



**కదిరి జూలై 24 మనంన్యూస్:** అనంతపురం పట్టణంలో వెలిసిన తొగటవీర క్షత్రియ కులదేవత శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి సందర్భముగా శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి కళ్యాణ భవన్, విజయ నగర కాలనీ లోపూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. అనంతపురం జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనపరచిన విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేసిన కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూచౌడేశ్వరిఅమ్మవారి దీవెనలతో తొగట వీర క్షత్రియ కుటుంబాలు చల్లగాఉండాలనిఆఅమ్మవారినివేడుకుంటున్నానన్నారు . విద్యార్థినీ విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు పేరు వచ్చేలా విద్యలో మంచి ప్రతిభకనబరచాలనిఆయనసూచించారు. ఈకార్యక్రమంలో తొగటవీర క్షత్రియ కులసంఘాపెద్దలు,విద్యార్థివిద్యార్థినులతల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## చంద్రబాబుతోనే సుపరిపాలన సాధ్యం



**కదిరి జూలై 24 మనంన్యూస్ :** కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిశీలకులు వహీద్ హుస్సేన్.కదిరి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో 34 వ వార్డు పార్థసారథి కాలనీలో ఘనంగా నిర్వహించారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరసింహులు,గంగిశెట్టి, రఘునాథ్, రాము, రవి,శ్రీ రాములు,కిష్ట, ఫక్రుద్దీన్, అంజనప్ప, హరి నాథ్,తదితరులు పాల్గొన్నారు

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజకు ఘన స్వాగతం



**పుట్టపర్తి జూలై 24 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పర్యటనకు గురువారం విచ్చేసిన ఏపీ మహిళా కమిషన్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజకు పుట్టపర్తిలో ఘన స్వాగతం లభించింది. స్వాగతం పలికిన వారిలోశ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న, ఐసీడీఎస్ కదిరి సీడీపీఓ రాధిక, పుట్టపర్తి సూపర్ వైజర్ కొండసాని రజిత, మహిళా సీఐ స్వాగతం పలికారు.

## సబ్సిడీ కంది విత్తనములు పంపిణీ చేసిన ముంటి మడుగు శ్రీనివాస్ రెడ్డి

**గార్లదిన్నె జూలై 24 మనం న్యూస్:** మండల కేంద్రంలో గురువారం మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత పథకం క్రింద ఎల్ ఆర్ జి – 105 కందిరకం రైతులకు ఆయన పంపిణీ చేశారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ వాతావరణ ఆధారిత పంటల బీమా గడువు జూలై 31 వరకు పొడిగించడం జరిగింది.మండలంలోని బ్యాంకు నందు రుణం పొందని రైతులు(నాన్ లోన సబ్సిడీఫార్మర్స్) ఈ క్రింది పంటలకు పంట బీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు.వాతావరణ ఆధారిత పంటలు ప్రత్తి, వేరుశనగ, దానిమ్మ, బత్తాయి, టమోటా మరియు అరటిప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం క్రింద పంటలు కంది, ఎర్ర మిరప, జొన్న, మొక్కజొన్నవరి పంటలు కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ పాండు, గుత్తా హరి, ఆదినారాయణ, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు




## నాగిరెడ్డిపల్లిలో బాబు ష్యూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమం

### పాల్గొన్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం, జూలై 24 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయతీ నాగిరెడ్డిపల్లిలో గురువారం వైసిపి ఆధ్వర్యంలో 'బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొని గ్రామంలోఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మోసాలను తెలియజేసారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతాంగానికి జరుగుతున్న అన్యాయాలను అనంత వెంకటరామిరెడ్డి వివరించారు.చంద్రబాబు సీఎం గా వచ్చాక రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందలేదని, అంతకు మునుపు వై.ఎస్.జగన్ పాలనలో ఏటా రూ.13,500 చొప్పున రైతు భరోసా అందేదన్నారు. కూటమి వచ్చాక ఒక్క రూపాయి కూడా అన్నదాతలకు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు.రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందన్నారు.రైతుల కోసం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న పోరాటాలను అనంత వెంకటరామిరెడ్డి తెలియజేసారు.రైతులకు వైసీపీ అండగా ఉంటుందన్నారు. సూపర్‌సిక్స్ హామీలు మాటల్లోనే గానీ చేతల్లో ఏమీ లేదన్నారు. కాగా చంద్రబాబును నమ్మి మరోసారి మోసపోయామంటూ పలువురు రైతులు వైసిపి నేతల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కమిటీ చైర్మన్ రామప్ప



**కణేకల్ జూలై 24 మనం న్యూస్ :** మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామంలో స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ను గురువారం ఆ పాఠశాల కమిటీ చైర్మన్ రామప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ను ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం ను పరిశీలించారు.ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు పాలనలో పేద విద్యార్థులు చదువుతున్న సర్కార్ బడుల్లో ప్రైవేట్, సర్కార్ పాఠశాలలకు ధీటుగా నాణ్యమైన విద్యా తో పాటు మంచి భోజనం అందించాల్లన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ఆశయం. కావున విద్యార్థులకు మంచి విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించాలని వంట ఏజెన్సీ వారికి, ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల సమస్యలు, అభివృద్ధి, విద్యార్థుల కు సౌకర్యాలను అక్కడి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.ఈ మేరకు పాఠశాల అభివృద్ధి కి తన వంతుగా కృషి చేస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మాజీ మండల కన్వీనర్ మల్లయ్య చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రాగి పంట సాగు పెంపు పట్ల రైతులకు అవగాహన

- చిరు దాన్యాల పంట సాగుతో ఆరోగ్య లాభాలుపై శిక్షణ తరగతులు
- మడకశిర వ్యవసాయ శాఖ ఏడిఏ కృష్ణ మీనన్



**గుడిబండ,జూలై 24,మనంన్యూస్:** రాగి పంట సాగు పెంపుపట్ల,చిరు దాన్యాల పంట సాగుపై మండలంలోని రైరులకు అవగాహన,శిక్షణ తరగతులు నిర్వహించినట్లు మడకశిర వ్యవసాయ శాఖ ఏడిఏ క్రిష్ణ మీనన్ తెలిపారు.మండల కేంద్రమైన గుడిబండలోని వెలుగు కార్యాలయంలో గురువారం రాగి సాగు పెంపు,చిరు దాన్యాలు పంట సాగుపై రైతులకు అవగాహన శిక్షణ తరగతులను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి లుగా శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నుంచి ఏరువాక శాస్త్రవేత్త రామ సుబ్బయ్య, ఏడిఏ కృష్ణ మీనన్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రామసుబ్బయ్య మాట్లాడుతూ వేరుశనగ, కంది, మొక్కజొన్న, పత్తి, రాగి,కొర్ర పంటలలో సస్యరక్షణ గురించి, అదే విధంగా ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు స్పష్టంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. శిక్షణ తరగతుల్లో భాగంగా మేలు రకం రాగి, ఎస్ఐపి – 3159 కొర్ర రకం మినికిట్లను అభ్యుదయ రైతులకు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో గుడిబండ మండలం వ్యవసాయ అధికారి వీరనరేష్,ఏపీఎం ఏఎస్ ప్రాజెక్ట్ మేనేజర్ గోపాల్,సెర్ప్ ఏపిఎం తిప్పన్న,ఎఫ్‌పిఓ దేవరాజు, జెడ్ బి ఎన్ ఎఫ్ సిబ్బంది,ఏఇఓలు,రైతు సేవా కేంద్రం అధికారులు,రైతు లు పాల్గొన్నారు.



## రైతులు చిరుధాన్యం సాగు చేయాలి



**రాప్తాడు, జూలై24,మనంన్యూస్:** మండలంలోని రైతులందరూ వ్యవసాయ పొలాలల్లో చిరుధాన్యం సాగు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని హంపాపురం వ్యవసాయ శాఖ ఎంపీఈఓ రాధ, వీహెచ్ఏ పావని రైతులకు సూచించారు.వ్యవసాయశాఖ అధికారులు మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం రాయితీతో చిరుధాన్యాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నారన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలోని 60 మంది రైతులకు 200 కేజీలు కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ మధు చౌదరి, తెదేపా నాయకురాలు ధనలక్ష్మి, రైతులు శ్రీధర్, ఆదినారాయణ,రంగప్ప, కాటమయ్య,వెంకటేష్,రాము పాల్గొన్నారు.

## తంగేడుకుంట పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు

**ఓడి చెరువు,జూలై 24, మనంన్యూస్ :** మండలం లోని తంగేడుకుంట హై స్కూల్ నందు గురువారం పుట్టపర్తికి చెందిన పీస్ వెల్ఫేర్ సొసైటీ డాక్టర్ బొగ్గు సురేష్ సహకారంతో ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరంలో 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. కంటికి సంబంధించి 10 మంది కి అద్దాలు రిఫర్ చేసినట్లు కంటి వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, పి ఈ టీ రాజేశ్,తిరుపాలు, జనార్ధన్ పాఠశాల, సచివాలయం సిబ్బంది రామాంజనేయులు పవన్ కుమార్ మహిళా పోలీస్ జయశ్రీ ఎమ్ ఎల్ హెచ్ పి బిందు భార్గవి, ఏ ఎన్ ఎమ్ మాధవి లత అంగన్వాడి కార్యకర్త నాగలక్ష్మి గొనిపల్లి యువ సేవకులు మల్లెల రమేష్ హాస్పిటల్ స్టాఫ్ షానవాజ్, సుధాకర్, మోహన్, స్రవంతి, జాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకుల భూమిని కబ్జా చేస్తే మూల్యం తప్పదు

■ పేద ఆడబిడ్డల ఉసురు నీకు తగులుతుంది ■ ప్రెస్ క్లబ్‌లో గోడువెళ్లబోసుకున్న బాధితులు




**అనంతపురం, జూలై 24, మనంన్యూస్ :** ఖబడ్దార్ మాసినేని రామయ్య.. తప్పు తెలుసుకో.. వాల్మీకుల భూమిని కబ్జా చేస్తే మూల్యం తప్పదని వాల్మీకి సేవా పార్లమెంట్ అధ్యక్షులు బుల్లెట్ లింగమయ్య, ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు నరేష్ హెచ్చరించారు. గురువారం అనంతపురం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బాధితురాలు కుళ్లాయమ్మ తన గోడును వెల్లబోసుకుంది. గుత్తి అనంతపురం పరిధిలోని హైవే సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 164 సి, 165 సి నంబర్లలో గల రెండు ఎకరాల 80 సెంట్ల భూమి ఎల్లనూరు గ్రామానికి చెందిన కుళ్లాయమ్మకు చెందిందన్నారు. ఈ భూమిని మాసినేని రామయ్య నకిలీ రికార్డులు సృష్టించి ఆన్లైన్ లో నమోదు చేయించుకున్నారని మండిపడ్డారు. గత నాలుగైదు సంవత్సరాలుగా అధికారులచుట్టూతిరిగినా..మాసినేనిరామయ్యకుఅమ్ముడుపోయిన అధికారులు తమకు న్యాయం చేయలేదని వాపోయారు. సరైన పత్రాలు రికార్డులు లేకుండా ఏ విధంగా ఆన్లైన్ చేస్తారని కుల్లాయమ్మ అధికారులను ప్రశ్నించింది. కులం, ధనం బలంతో ఇలా పేదలను ఇంకెంతకాలం మోసం చేస్తారని... తమకు న్యాయం జరిగే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. త్వరలోనే మాసినేని రామయ్య ఇంటిని కుల ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముట్టడించి ధర్నా చేస్తామని, అప్పటికి తమకు న్యాయం జరగని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అవసరమైతే అసెంబ్లీ ఎదుట తల్లి పిల్లలు కలిసి పురుగులమందు తాగి బలవన్మరణాలకు సైతం వెనకాడ మని హెచ్చరించారు. మాసినేని రామయ్య లంచాలకు మరి తమకు అన్యా యం చేసిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జై భీమ్ రావు భారత్ పార్టీఅనంతపురం అర్బన్ ఇన్చార్జి కొడవండ్ల నరేష్, అనంతపురం పార్లమెంటు వాల్మీకి సేవాదళ్ అధ్యక్షులు బులెట్ లింగయ్య, బాధితులు వాల్మీకి అంజనమ్మ, కుళ్లాయప్ప, లక్ష్మీదేవి భార్గవి లతమ్మ, రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ రాయలసీమ అధ్యక్షులు సాకే వన్నూరుస్వామి తాడిపత్రి నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# కార్డు లబ్ధిదారులకు సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

■ తహసీల్దార్ హసీన సుల్తాన్ సిఎస్‌డి టి లక్ష్మీనరసింహులు



**మడకశిర,జులై 24,మనంన్యూస్:** చౌకధాన్యపు షాపులలో బియ్యం కార్డు లబ్దిదారులకు ప్రభుత్వం పంపిణి చేస్తున్న నిత్యావసర సరుకులను సకాలంలో అందించాల్సిందిగా మడకశిర ఇంచార్జి తహసీల్దార్ హసీనా సుల్తాన్,సిఎస్‌డిటి లక్ష్మీ నరసింహులు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం మండలంలోని డీలర్లుతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు మేరకు కార్డు లబ్దిదారులకు బియ్యం చక్కెర తదితర నిత్యావసర సరుకులను సదరు డీలర్లు సక్రమంగా అందించాల్సిందిగా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. చౌకధాన్యపు షాపుల వద్ద డీలర్లు తప్పనిసరిగా స్టాకు బోర్డు పెట్టాల న్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్డు లబ్దిదారులకు షాపుల వద్దనే నిత్యావసర సరుకులు పంపిణి చేస్తున్న విషయం తెల్సిందేన న్నారు. అదేవిదంగా వయసు మళ్ళిన వృద్దులకు వారి ఇంటివద్దకే వెళ్లి సరుకులు పంపిణి చేస్తు న్నందున వారికి నిర్లక్ష్యం చేయకుండా సరుకులు పంపిణి చేయాలన్నారు. కార్డు లబ్దిదారుల నుంచి తమకు ఎలాంటి పిర్యాదులు రాకుండా డీలర్లు జాగ్రత్త



పడాలన్నారు. ఏది ఏమైనను కార్డు లబ్ధిదారులకు నెల నెల 1వ తేది నుంచి 15వ తేది వరకు డీలర్లు సరుకులుపంపిణిచేయాల్సిందిగా వారు వివరిం చారు. ఈ కార్యక్రమంలో మండల డీలర్ల సంఘం అధ్యక్షులు,డీలర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి నియోజకవర్గ పర్యటన

ఆమె చేతుల మీదుగా సుపరిపాలనలో తొలిఅడుగు - అభివృద్ధి పనుల కార్యక్రమాలకు శ్రీకారం - భూమి పూజలు

**హిందూపురం జులై 24 (మనంన్యూస్) :** స్థానిక నియోజకవర్గంలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి శుక్రవారం పర్యటన చేపట్టనున్నారు. దైనందిన కార్యక్రమాలకు, శుభ గడియలకు నందమూరి బాలకృష్ణ కుటుంబం అధిక ప్రాధాన్యత ఇస్తారనేది నియోజక వర్గం టీడిపి శ్రేణులు అభిప్రాయం. ఈ కోవలోనే వసుంధరా దేవి శ్రావణ మాసం తొలి రోజు కూటమి ప్రభుత్వము యేడాది పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మాలలో పాల్గొంటారు. అంతేకాకుండా నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకున్ ఆమె చేతుల మీదుగా ప్రారంభో త్సవం వేడుకలు భూమి పూజలు చేపట్టనున్నారు. ఆమె నియో జక వర్గంలో పాల్గొనే కార్యక్రమాల వివరాలు ఎమ్మెల్యే కార్యాల యము నుండి 3 రోజుల క్రితం ఒక ప్రకటన విడదల అయింది. శాసన సభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర ఒక్కరోజు పర్యటన వివరాలలో బాగంగా శుక్రవారం ఉదయం 11- 00 గంటలకు




గోళ్ళాపురం పారిశ్రామికవాడలో రూ. 3కోట్లతో నూతనంగా నిర్మిం చిన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం సరిగ్గా 12 - 00 గంటలకు కిరికెర పంచాయతీ వీవర్స్ కాలనీలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం ఒంటి గంటకు లేపాక్షి నవోదయ పాఠశాలలో హెరిటేజ్ కంపెనీ సియస్ ఆర్ నిధుల క్రింద రూ. 8 లక్షలతో ఏర్పాటు చేసిన సోలార్ వాటర్ గీజర్స్ ను ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 2 - 30 గంటలకు యన్ ఆర్ ఈ జీ యస్ నిధులు రూ. 1 కోటి.లతో దేమకేతేపల్లి నుండి తమ్మి నాయనపల్లి వరకు నిర్మించే సిసి రహదారికి భూమి పూజ కార్యక్రమం చేస్తారు. మధ్యాహ్నం 3 - 15 గంటలకు యన్ ఆర్ ఈ జీ యస్ నిధులు రూ. 3 కోట్లతో బిసలమనేపల్లి నుండి ఓబుళాపురం వరకు నూతనంగా నిర్మించిన బిటి రహదారిని వెంకటాపురం గ్రామంలో ప్రారంభిస్తారు. సాయంత్రం 4 గంటలకు హిందూపురం మున్సిపాలిటీ 8 మరియు 9 వార్డులలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొంటారనీ టీడిపి శ్రేణులు పేర్కొన్నారు.

# నేడు గ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం పరిశీలన

- ఎంపీడీఓ రామారావు

**అమరాపురం,జులై 24,మనంన్యూస్:** నేడు శుక్రవారం అమరాపురం మండలంలోగ్రామీణాభివృద్ధి పనులపై జాతీయ కేంద్ర బృందం పార్టటించ నున్నట్లు అమరాపురం ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ పథకం ఏపిడి శివానంద నాయక్,స్థానిక ఏ పిఓ శివన్న,జెఇ జగదీష్ లతో కలసి మండలంలోని టి ఏ,ఎఫ్ఏలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఎంపీడీఓ మాట్లాడుతూ జాతీయ కేంద్ర బృందం సభ్యులు నేటినుంచి అమరాపురం మండలంలో రెండు గ్రామ పంచాయతీలలో పర్యటించడం జరుగుతుందన్నారు. గ్రామీణాభివృద్ది పనులలబ్దిదారులతోవారు సమావేశమై ప్రత్యేక్షంగా పరిశీలించడం జరుగుతుందని అయన తెలిపారు. ప్రదానంగా ఉపాధి హామీ పథకం పనులు,పెన్షన్ పంపిణి మహిళా సంఘాల పనితీరు,గృహ నిర్మాణం పథకం,వాటర్ షెడ్, గ్రామ పంచా యతీల పనితీరు తదితర అంశాలపై ఈ బృందం దృష్టి సారిస్తారన్నారు. ఈ నేపథ్యంలో మండలంలో సంబంధిత శాఖ అధికారులు తమ తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్ర మాలపై పూర్తి



సమాచారంఅందించాల్సిందిగాఎంపీడీఓ రామా రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకంబిఎఫ్‌టి హనుమంతరాయప్ప, టెక్నీకల్,ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతి వేడుకలు



**హిందూపురం జులై 24 (మనంన్యూస్) :** స్థానిక పట్టణం ముద్దిరెడ్డిపల్లిలో వెలసినశ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మహా పూర్ణాహుతి మహా మంగళహారతి ఘనంగా నిర్వహించారు. శ్రీ శివ బాలయోగి ఆశ్రమం నుండి మహిళలు బోనాల ఊరేగింపుగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయం వరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు మహాలక్ష్మి, రాఘవేంద్ర, టీడీపీ నాయకులు నెట్టప్ప,అమర్నాథ్ ,మంగేష్, బాచి, తిరుపతయ్య,నాగేంద్ర, చంద్రమౌళి యాదవ్, ప్రియా గంగాధర్, వాసు, రామిరెడ్డి, డి.ఏ. నాగరాజు, భక్తాదులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సేవామందిర్‌లో లింగణ్ణ పాఠశాల తనఖీ



**పెనుకొండ/ పరిగి జులై 24 (మనంన్యూస్) :** స్థానిక నియోజకవర్గము పరిగిమండలంలోనిసేవామందిర్‌లో ఏ.య. లింగన్న పాఠశాలను గురువారం ఎంఈఓ లక్ష్మీదేవి తనిఖీలు నిర్వహించారు. రికార్డులను - టిసి బుక్కులను పరిశీలించిసంతృప్తివ్యక్తంచేశారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థుల చదువు విషయంలో ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓలక్ష్మీదేవిమాట్లాడుతూసేవామందిర్‌లోనిఏ.యం.లింగన్న విద్యాసంస్థలుఉమ్మడి అనంతపురం జిల్లాలోనే పేరుగాంచిన విద్యా సంస్థలని తెలిపారు. ఇక్కడవిద్యార్థులక్రమశిక్షణకుపెట్టిందిపేరనిపేర్కొన్నారు. ఆమె తనఖీ సందర్భం లో ఏ యం లింగన్న విద్యాసంస్థల కరస్పాండెంట్ కేటీ శ్రీధర్ ఉన్నారు.

# ఘనంగా పితామహులు శ్రీ అయ్యంగి వెంకటరమణయ్య జయంతి వేడుకలు

- గుడిబండ శాఖ గ్రంథాలయ అధికారి ఇబ్రహీం

**గుడిబండ,జులై 24,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండ శాఖ గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమం పితా మహులు శ్రీ అయ్యంగి వెంకటరమణ య్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు గ్రంథాలయ శాఖ అధికారి సి.ఇబ్రహీం తెలిపారు. గ్రంథాలయ ఉద్యమ కారులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వెంకట రమణయ్య చేసిన కృషితో గ్రంధాలయ ఉద్యమం కార్యక్రమాలు స్మరించుకోవడం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉదుగూరు శ్రీ కెంచ మాంభదేవికి విశేష పూజలు



**అమరాపురం,జులై 24,మనంన్యూస్:** అమరాపురం మండలం,ఉదుగూ రు గ్రామంలో వెలసిన శ్రీ కెంచ మాంభదేవికి గురువారం శ్రావణమాసం అమావాస్య సందర్భంగా విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు దేవాలయం పట్టం పూజారప్ప సిద్దేశ్వర స్వామి తెలిపారు. ఉదయం అమ్మవారికి వివిధ అభిషేకములు,కుంకుమర్చనలు జరిపి,మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం వినియోగించారు.దేవాలయం అన్న దమ్ములు అమ్మవారి భక్తుడు కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాదం చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు కర్నాటక,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాలనుంచి అధిక సంఖ్యలో దేవాలయం అన్న దమ్ములు,అక్క చెల్లెమ్మలు,నెంట రు,కుల బాందవులు, భక్తులు పాల్గొన్నారు.

## ధర్మవరం నుండి మంత్రాలయానికి నూతన ఎక్స్ప్రెస్ బస్సు సర్వీస్

### ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ

**ధర్మవరం జులై 24 మనంన్యూస్** : ధర్మవరం నుండి మంత్రాలయానికి ఆర్టీసీ నూతన ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసును ఈ నెల 26న ప్రారంభిస్తున్నట్లు ధర్మవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్యనారాయణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న ఉదయం 5:15 నిమిషాలకు ధర్మవరం నుండి బస్సు బయలుదేరి అనంతపురం, గుత్తి, పత్తికొండ,ఆదోని, ఎమ్మిగనూరుల మీదుగా బస్సు మంత్రాలయానికి ఉదయం 11 గంటలకు చేరుతుందని తెలిపారు. తిరిగి మంత్రాలయంలో అదేరోజు ఉదయం 11:30 గంటలకు బయలుదేరి ధర్మవరానికి సాయంత్రం 5:15 నిమిషాలకు చేరుతుందని తెలిపారు. మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకునే భక్తాదులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని డిపో మేనేజర్ కోరారు. ఆన్లైన్ ద్వారా సీట్లు రిజర్వేషన్ చేసుకునే సౌకర్యం కూడా ఉందని తెలిపారు.

## రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజను కలిసిన కురుబ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ



**హిందూపురం జులై 24 (మనంన్యూస్)** : రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటూ మహిళలను వేధించే వారి పైన కఠినంగా వ్యవహరిస్తుందని మహిళల రక్షణ భద్రత సాధికారత ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ రాయపాటి శైలజ పేర్కొన్నారు.మహిళా రక్షణ భద్రత సాధికారత కార్యక్రమానికి పుట్టపర్తికి ఆమె విచ్చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కురుబ రాష్ట్ర కార్పరేషన్ డైరెక్టర్ పరిమళ, రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శి వెంకటలక్ష్మి ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువతో సన్మానించి సదస్సులో పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత రక్షణ సాధికారత అంశాలలో తాము మహిళలకు అండగా ఉంటామని పేర్కొన్నారు.

## విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు



**కొత్తచెరువు జూలై 24 మనంన్యూస్** : కొత్తచెరువు మండల పరిధిలోని నారేపల్లి గ్రామానికి చెందిన గజ్జి ప్రశాంత్ కుమార్ వయసు 19 అదృశ్యం కావడంతో కొత్త చెరువు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సీఐ మారుతి శంకర్ తెలిపారు. ప్రశాంత్ కుమార్ 19వ తేదీ తమ స్వగ్రామమైన నారేపల్లి నుండి, తను బీటెక్ కాలేజ్ మాచర్ల లో చేరడానికి వెళుతున్నానని, తన ఇంట్లో చెప్పి వెళ్లాడని, ఇంతవరకు ఇంటికి రాలేదని వారి తండ్రి ఫిర్యాదు మేరకు కొత్తచెరువు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇంటి నుండి వెళ్ళినప్పుడు శ్యామనచాయ రంగు కలిగిన పాచి గ్రీన్ కలర్ ఫుల్ షర్ట్ నలుపు రంగు కాటన్ ప్యాంటు వేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థి ఆచూకీ తెలిసినవారు పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు.

## తోగటివీర క్షత్రియ సమాజం సేవలు అభినందనీయం

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



**రాయదుర్గం జూలై 24 మనం న్యూస్ :** తోగటివీర క్షత్రియ సమాజం రాబోయే రోజుల్లో మరిన్ని మంచి పనులు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆకాంక్షించారు. రాయదుర్గం పట్టణంలోని చౌడేశ్వరి దేవాలయంలో గురువారం ప్రతిభావంతులైన విద్యార్థులకు తోగటివీర క్షత్రియ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ వెనుకబడ్డ ప్రాంతాభివృద్ధికి పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు రాయదుర్గంనియోజకవర్గానికి పంపారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ రాయదుర్గాన్ని ముందుకు తీసుకెళ్లడానికి శక్తివంచన లేకుండా పని చేస్తున్నానన్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాలో ఎవరికి ఇవ్వనంత మెజారిటీని గత ఎన్నికల్లో రాయదుర్గం ప్రజలు తనకు ఇచ్చారని హర్షం వ్యక్తం చేశారు. వారిచ్చిన బలంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్నానన్నారు. చిన్న సన్న కారు రైతులు నిరుపేదలు, పేదలు, మైనారిటీలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతాన్ని రాబోయే నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపుతానని హామీ ఇచ్చారు. తొగటి వీర





క్షత్రియ సమాజం ప్రతి ఏటా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల ఆధారాభిమానాలు పొందుతున్నారనారు. కమ్యూనిటీ భవన నిర్మాణం పూర్తి చేసుకోవటంతో పాటు అవసరమైన మరిన్ని పనులుకువీలుగాస్థలాన్నీ కూడా తీసుకున్నారన్నారు. ఇదే విధంగా ఏటా ప్రజాపయోగ పనులు చేసుకునేలా తొగటివీర క్షత్రియ సమాజానికి ఆ చౌడేశ్వరి మాత అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, పోరాళ్ల పురుషోత్తం, గుద్దిటి లోకేష్,బేకరీ తిప్పెస్వమి, సిమెంట్ సీనా తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో జాయింట్ కలెక్టర్ సమావేశం

**హిందూపురం జులై 24 (మనంన్యూస్):** హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గురువారం హిందూపురం తహసిల్దార్ కార్యాల యంలో జాయింట్ కలెక్టర్ మరియు ఎలెక్షన్ రిజిస్ట్రేషన్ అధికారి అభిషేక్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించబడిందని తహశీల్దార్ వెంకటేశ్ పేర్కోన్నారు. ఈ సమావేశానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు హాజరయ్యారు. సమావేశంలో కొత్తగా ఏర్పాటు చేయవలసిన పోలింగ్ స్టేషన్లు, బూత్ రేషనలైజేషన్, ఓటర్ల సౌకర్యాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై చర్చించ బడిందన్నారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, సమర్థత, ప్రజల నైతిక భాగస్వామ్యం వంటి అంశాలను పెంపొందించడమే ఈ సమావేశ ఉద్దేశ్యమని తెలిపారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫారాల 6, 7, 8 పై కూడా వివరించడం జరిగింది. ఫారమ్ 6– ఓటర్ల జాబితాలో కొత్తగా ఓటు నమోదుచేసుకోవాల నుకునే వారు ఈ ఫారం ద్వారా దరఖాస్తు చేయవచ్చునని 18 సంవత్సరాలు పూర్తి చేసిన భారతీయ పౌరులు దీనిని ఉపయోగించవచ్చునని వెల్లడించారు.ఫారమ్ 7– ఓటర్ల జాబితాలోని తప్పుల నియంత్రణ లేదా తొలగింపు (ఉదా: మరణించిన వ్యక్తి పేరు తొలగింపు, ద్వితీయ ఓటు తొలగింపు) కోసం ఉపయోగించబడుతుంది.ఫారమ్ 8– ఇప్పటికే ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు తమవివరాలలో మార్పులు, సరిదిద్దేలాఈ ఫారాన్ని ఉపయోగించవచ్చు. (ఉదా: పేరు స్పెల్లింగ్,



చిరునామా,ఫోటో,లింగం,వయస్సు,మొబైల్నెంబర్మార్పులు మొదలైనవి) అంతేగాక ప్రతినిధులు తను ప్రాంతాల్లో పౌరులకు ఈ ఫారాలపై అవగాహన కల్పించి ప్రజలు సులభంగా ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం పొందేలా చేయాలనిఅధికారులుసూచించారు.ఈకార్యక్రమములో తహశీల్దార్ .వెంకటేశు , మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున లేపాక్షి తహశీల్దార్ జి. సౌజన్య లక్ష్మి , చిలమత్తూరు తహశీల్దారు జి. నటరాజ్ , డిప్యూటీ తహశీల్దారు మైనుద్దీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అమరేంద్ర,ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 అవగాహన సదస్సు



**కుందుర్పి, జూలై 23, మనంన్యూస్:** మండల కేంద్రంలోని ఆర్ బి కె గోడన్ నందు గురువారం డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి యల్లప్ప ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, కుందుర్పి సమాచార హక్కు చట్టం 2005 కరదీపిక గౌరవ అధ్యక్షులు బి.గోపాల్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం. దీని ప్రకారం, ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల నుండి తమకు అవసరమైన సమాచారాన్ని కోరవచ్చు. ఈ చట్టం ప్రకారం ప్రతి పౌరుడు ప్రభుత్వ కార్యాలయాల నుండి తమకు అవసరమైన సమాచారాన్ని కోరవచ్చు. ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత,జవాబుదారీతనం పెంపొందించడం మొదలగు కార్యక్రమాలు జరుగుతాయి,అని సమాచారం కోసం అభ్యర్థన చేసిన 30 రోజులలోపు సమాధానం పొందవచ్చునిప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత పెంపొందుతుంది, అవినీతిని అరికట్టవచ్చు, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించవచ్చు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరును మెరుగుపరచవచ్చు అని వారు తెలియజేశారు. ఆర్టిఐ స్లొగన్స్ తో ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టు పరిశ్రమ శాఖ ఎ డి ఉషావర్ధిని, తహసీల్దార్ శ్రీనివాసులు, ఎం ఈ ఓ తిప్పేస్వామి, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, కులశేఖర్ రెడ్డి, బదిలీపై వచ్చిన ఆర్బికే అధికారులు, ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మణమూర్తి, సిపిఎం నాయకులు హరిదాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకులు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు

**గుత్తి రూరల్ జూలై 24 (మనం న్యూస్) :** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 3,4 వ వార్డుల నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గురువారం గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి,గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు పరచిన సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు వివరించారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి



అయ్యాక, 3ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం మరియు వృద్ధులకు పెన్షన్స్ వంటివి క్రమం తప్పకుండ ఇచ్చారని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసారని తెలిపారు, చంద్రబాబు నాయుడు పాలనలో అన్ని కులాలకు అన్ని మతాలకు, పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కాబట్టి మళ్ళీ ఆయన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఈ సందర్భంగా గుమ్మనూరు ఈశ్వర్ కోరారు.ఈ కార్యక్రమం లో గుత్తి పట్టణ అధ్యక్షులు ఎంకే చౌదరి,నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్, లాయర్ సోమశేఖర్ చికెన్ సీనా, టిడిపి కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖైదీలకు వసతి సదుపాయాలు సక్రమంగా ఉండాలి

ఉమ్మడి జిల్లాల జడ్జి భీమరావు



**ధర్మవరం జులై 24 మనంన్యూస్ :** ఖైదీలకు వసతి సదుపాయాలు సక్రమంగా ఉండాలని ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్జి భీమరావు తెలిపారు. గురువారం పట్టణంలోని సబ్ జైలును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగది, ఖైదీల గది, సరుకుల నిల్వ గదులను ఆయన పరిశీలించారు. అనంతరం వివిధ రికార్డు రిజిస్టర్లను కూడా తనిఖీ చేశారు. ఖైదీల గదులు, పరిసరాలు పరిశుభ్రతగా ఉండాలని సబ్ జైలు సూపరింటెండెంట్ శివప్రసాద్ నుఆదేశించారు. ఈసందర్బంగా జిల్లా జడ్జి భీమరావు మాట్లాడుతూ క్షణికమైన ఆవేశంలో నేరాలు చేశారని, ఆ నేరాలను భవిష్యత్తులో చేయకుండా చట్ట పరిధిలోనే జీవిస్తూ కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని మెలగాలని హితవు పలికారు. కాసేపు ఖైదీలతో నేరుగా మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా? అని ఖైదీలను ప్రశ్నించారు. ఖైదీలు భుజించే భోజనాన్ని కూడా ఆయన రుచి చూశారు. ఖైదీలందరూ కూడా సత్ప్రవర్తనతో మెలగాలని, దీంతో శిక్ష తగ్గింపు ఉంటుందని తెలిపారు. అంతేకాక ఖైదీలకు ఉచితంగా న్యాయవాదులను వారి సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఖైదీలకు వైద్య చికిత్సలు తప్పనిసరిగా చేపట్టాలని జైలు సూపర్డెంట్ ను ఆదేశించారు. తదుపరి సబ్ జైలు ఆవరణం లో ఉన్న బావిని చూసి, ఇది సబ్ జైల్లో అవసరం లేదని, నీటి సౌకర్యం కూడాప్రభుత్వంకల్పించిందికదా?కనుక పూడ్చివేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశులు, న్యాయవాదులు సుమలత, బాలసుందరి, బిల్లేరవీంద్ర,జైలుసూపరింటెండెంట్ శివప్రసాద్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## కల్లూరులో పోలీసుల రాత్రి బస



**హిందూపురం జులై 24 (మనంన్యూస్) :** పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు గురువారం రాత్రి హిందూపురం రూరల్ సీఐ కె. జనార్దన్ ఆధ్వర్యంలో హిందూపురం నియోజక వర్గం పరిదిలో లేపాక్షి యస్.ఐ మరియు పోలీస్ సిబ్బంది సంయుక్తంగా లేపాక్షి పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్లూరు గ్రామంలో రాత్రి బస చేసారు. పోలీసుల సందర్శన సమయంలో ప్రజలతో సంభాషించామని జనార్ధన్ తెలిపారు. ప్రజల ఫిర్యాదులను విన్నామని మరియు ఆ ప్రాంతంలోని శాంతిభద్రతల సమస్యలపై వారికి వివరించామని పేర్కొన్నారు.ఆస్తి నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళల భద్రత, మహిళలపై నేరాలు, ఆత్మహత్య ధోరణులు మరియు పిల్లల రక్షణ గురించి కూడా అవగాహన పెంచామని వెల్లడించారు. అదనంగా మెరుగైన భద్రత కోసం సీసిటివి కెమెరాలను ఏర్పాటు చేయమని గ్రామస్తులను ప్రోత్సహించామని రూరల్ సీఐ కె జనార్ధన్ తెలిపారు.

## ప్రభుత్వం ఎర్పాటు చేసిన పీ4 విధానం గ్రామీణ ప్రజలకు వరం

**తనకల్లు,జులై 24 మనంన్యూస్ :** తనకల్లు మండల పరిధిలోని బొంతల పల్లి గ్రామ సచివాలయంలో గురువారం జీరో పావర్టీ పీ4 విధానం అర్హత గల బంగారు కుటుంబాలను గుర్తించడం మరియు గుర్తించిన కుటుంబాలకు యొక్క అవసరాలను తెలుసుకొనుట కొరకు నీడ్ అసెస్మెంట్ సర్వే చేయుటపై గ్రామ సభ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె. రామా నాయక్ గ్రామసభ నందు పాల్గొని తమ విలువైన సూచనలు అందించడం జరిగింది. ఈ గ్రామ సభ నందు పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొనడం జరిగింది.



## యేడాది కూటమి పాలనకన్నా వైసిపి పాలనయే మేలు.. ఇది ప్రజాభిప్రాయం

– అసత్యాలతో కాలం గడుపుతున్న కూటమి నేతలు – అనంత మేయర్ మహమ్మద్ వసీం



**అనంతపురం జులై 24 మనంన్యూస్ప్రతినిధి :** ఏ ప్రభుత్వానికైనా ఎన్నికలకు యేడాది ముందే ప్రజా వ్యతిరేకత కనిపిస్తుందని, కానీ కూటమి ప్రభుత్వ యేడాది పాలనకే గత ప్రభుత్వమే మేలన్న అభిప్రాయాన్ని ప్రజలు వ్యక్తపరుస్తున్నారని అనంత పురం నగరపాలక సంస్థ మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. గురువారం నగరంలోని 48వ డివిజన్ పరిధిలో జరిగిన రీకాల్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం స్థానిక కార్పొరేటర్ శ్రీనివాసులు,వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అమలయిన సంక్షేమ పథకా లను రద్దు చేయడం వల్ల ఆయా కుటుంబాలు ఎంత నష్టపోయింది క్యూ ఆర్ కోడ్ ద్వారా ప్రజ లకు వివరించారు. అనంతరం మేయర్ మహమ్మద్ వసీం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు సూపర్ సిక్స్ పథకాలతో పాటు 147 పైగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చార న్నారు. రాగానే వాటిని అమలు చేస్తామని అందరి భవిష్యత్తు బాగుంటుందని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించు కున్నారన్నారు. వారిని నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే పింఛన్లు తప్పా ఇతర ఏ హామీని అమలు చేయలేదన్నారు. హామీల అమలు కోసం వైసీపీ పోరాటాలు చేస్తే రెండో ఏడాదిలో అరకొరగా అమ్మకు వందనం అందించా రన్నారు. నేడు బాబు షురిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు తాము ప్రజల వద్దకు వెళ్తుంటే ఎక్కడ చూసినా ప్రజలు చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలు నెరవేరడం లేదని చెబుతున్నారన్నారు. అనేక హామీలిచ్చి ఓట్లు వేయించుకుని ఏ ఒక్కటి అమలు చేయకుండా మోసం చేశారని ప్రజలే చెపుతున్నార న్నారు. స్థానిక కూటమి ప్రజా ప్రతినిధులు మాత్రం తమ ప్రభుత్వంలో అంతా బాగుందని అసత్య ప్రచారాలు చేసుకుంటున్నారని మేయర్ విమర్శిం చారు. తనతోపాటు ప్రజలలోకి వస్తే కూటమి ప్రభుత్వం గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో, ఎలా తిడుతున్నారో తెలుస్తుందన్నారు. ఐదేళ్ళ వైసీపీ పాలనలో ప్రజలలో అన్ని వర్గాలకు ప్రతి ఇంటికి నేరుగా సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాల క్యాలెండర్ ను విడుదల చేసి ప్రతి నెలా పథకాలను సక్రమంగా అందించిన ఘనత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. వైసీపీ హయాంలో 48వ డివిజన్ పరిధిలోనే రూ. 2.50 కోట్లతో పాఠశాలలు, రోడ్లు, డ్రైనేజీలు,పార్క్ ల అభివృద్ధి చేపట్టామని ఆయన పేర్కొన్నారు. కూటమి యేడాది పాలనలో డివిజన్ పరిధిలో ఒక్క రూపాయి అభివృద్ధి పనులు కూడా చేయకుండా మాటలతోనే మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. పనులు చేపట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎవరి హయాంలో అభివృద్ధి, సంక్షేమం అందిందో ప్రజలు అన్ని గమనిస్తున్నా రని మేయర్ పేర్కొన్నారు. కార్పొరేటర్ శ్రీనివాసులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మేలు జరుగుతుందని ఆశించిన ప్రజలకు అధికారంలోకి రాగానే పంగనామాలు పెట్టిందని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. కూటమి నేతలు సూపర్ సిక్స్ అంటూ హామీలు ఇచ్చి నేడు వాటి గురించి ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఐదేళ్లవైసీపీపాలనలోనగర రూపురే ఖలుమార్చినఘనత నాటి ఎమ్మెల్యే అనంతవెంకట రామిరెడ్డికిమాత్రమే దక్కిందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,అనిల్ కుమార్ రెడ్డి, బూత్ కమిటీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల అమర్నాథ్ రెడ్డి,వైసీపీ నాయకులు రంగా, మధు, వెంకటేష్ ,సురేష్, ప్రదీప్, రఘునందన్, రాజగోపాల్‌రెడ్డి, నిమ్మల నాగరాజు, వినీత్, భారతి, వెంకటనారా యణ,రాజు, రామచంద్రారెడ్డి, ప్రసన్నలక్ష్మి ,శైలజ, చికెన్ సురేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల కష్టాలపై ముందుగా స్పందించే నాయకుడు సీఎం చంద్రబాబు



- సీఎంఆర్ఎఫ్ విషయంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా సాయం అందుతోంది
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్
- 13మందికి రూ.5.80 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**ధర్మవరం జులై 24 మనంన్యూస్ :** ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే ముందుగా స్పందించే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో గురువారం ఆయన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నియోజక వర్గంలోని 13మందికి రూ.5.80 లక్షల రూపాయల చెక్కులను శ్రీరామ్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్‌తో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులకు చెక్కులు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనా రోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారి ఆరోగ్య పరిస్థితిని సీఎం తెలుసుకున్నార న్నారు. ఆరోగ్యశ్రీ వర్తించక అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి చికిత్సలు పొందిన నట్టు రోగులు వివరించారు. ఆరోగ్యం విషయంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదారంగా స్పందిస్తు న్నారన్నారు. ఇప్పటికే ధర్మవరం నియోజకవర్గంలో ఎంతో మందికి ఇలాంటి సాయం అందిందన్నారు. నియోజకవర్గ ప్రజల తరుపున శ్రీరామ్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు...

## ఘనంగా దళిత ముద్దుబిడ్డ గుఱ్ఱం జాషువా వర్ధంతి వేడుకలు

– వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో ఘన నివాళులు – సీనియర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి



**మడకశిర,జులై 24,మనంన్యూస్:** దళితుల ముద్దు బిడ్డ,మాదిగ జాతి యువతరానికి మార్గదర్శకులు గుఱ్ఱం జాషువా వర్ధంతి వేడుక లను ఘనంగా నిర్వహించినట్లు మడకశిర మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.తిప్పేస్వామి తెలిపారు. తాడేపల్లిగూడెంలోని వైఎస్ఆర్సీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలోగురువారంవైఎస్ఆర్సీపీ ఆధ్వర్యం లో వైసీపీకి చెందిన దళిత వర్గంనకు చెందిన మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు సీనియర్ నాయకులు కలిసి గుఱ్ఱం జాషువా విగ్రహంనకు పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి మాట్లాడుతూ మాదిగ ముద్దుబిడ్డ జాషువాతో పాటు,బాబు జగ్జీవన్ రామ్ లతో కలసి మాట్లాడిన ఏకైక వ్యక్తి తనేనని చెప్పు కోవడానికి ఎంతోగానో గర్వపడు తున్నానన్నారు. గుఱ్ఱంజాషువాస్ఫూర్తితోనేనేడు దళితజాతికి చెం దిన ఎందురో ఉన్నత శిఖరాలకు చేరుకున్న విష యం తెల్సిందేనన్నారు. ముఖ్యంగా దళిత యువత రానికి అయన సేవలు,సూచనలు, సలహాలు ఎంతగానో దోహద పడ్డాయని అయన గుర్తు చేసారు. వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో గుఱ్ఱం జాషువా వర్ధంతి వేడుకలను నిర్వహిం చడం మన మాదిగ జాతి అదృష్టమని డాక్టర్ తిప్పేస్వామి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు సాకేశైలజనాథ్,ఆదిమూలపుసురేష్,తేనేటి వనితా, వైసీపీ యువ నాయకులు డాక్టర్ స్వామిదినేష్, మడకశిరవైసీపీఇంచార్జిఈరలక్కప్పదళిత సీనియర్స్ మాజీప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారం శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి

## శ్రావణమాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి



**నల్లచెరువు జులై 24 మనంన్యూస్ :** కోరిన కోరికలు తీర్చే కరుణామయుడిగా,కొంగు బంగారంగా శ్రీ పాలపాటి దీన్నే అంజనేయ స్వామి విరాజిల్లుతున్నాడు. కదిరి నియోజకవర్గంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి తర్వాత నల్లచెరువు మండలంలోని శ్రీ పాలపాటి దీన్నే ఆంజనేయ స్వామికి అంతటి ప్రాముఖ్యత ఉంది.ప్రతి శని,మంగళవారాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈ ఉత్సవాలకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుంటారు.భక్తుల సౌకర్యార్థం శ్రావణమాసంలో ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు.ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల సౌకర్యం కదిరి ఆర్టీసీ డిపో వారి సహకారంతో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తారు.

**ఆలయ చరిత్ర స్వామివారికి ఆ పేరు ఎలా వచ్చింది** : 14వ శతాబ్దం మధ్యకాలంలో సింహపురి (నేటి నెల్లూరు జిల్లా) మండలానికి కాటమరాజు పరిపాలించు రోజుల లో ఘోరమైన కరువు సంభవించినది.రాజు ఆజ్ఞానుసారం సేనాపతి కొంత పరివారముతో పలు ప్రాంతాలు తిరుగుతూ ఖాద్రిపురం (కదిరి) గ్రామం చేరారు.కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొన్న పిమ్మట తమ అశ్వాలను ఒకచోట మేతకు విడిచి గ్రామం చుట్టూ కలియచూచినారు. ఎటుచూచిన మల్లెతోటలు,పూల పరిమళం,పంట పొలాలతో సస్యశ్యామలమైన ఈ ప్రాంతాన్ని గమనించి ఈ ప్రాంతం కరువు విడిదిగా ఎన్నుకొని తమ రాజుకు ఈ విషయాన్ని తెలియపరచి నారు.రాజు ఆజ్ఞ ప్రకారం పశుపాలకులు తమ పరివారంతో పశువులను కదిరికి దక్షిణ దిక్కున 10 మైళ్ళ దూరాన నల్లచెరువు ప్రాంతానికి రెండు మైళ్ళ దూరంలో పాక వేసినారు.దిన్నెమీద వున్న గడ్డిమేయగానే పశువులు బాగా కోలుకొన్నాయి.సమృద్ధిగా పాలిచ్చాయి.కొన్నాళ్ళ తరువాత ఒక అద్భుతం సంభవించినది.పాక వేసిన స్థలానికి దగ్గరలో ఒక పుట్ట వుండేది.ఆ పుట్ట దగ్గరికీ ఒక ఈనని, కట్టని గోవు వెళ్ళి నిలబడగా ఆ ఆవు పొదుగు నుండి పాలు గారి పుట్టలోకి పోవుచుండెను.ఈ గమ నించిన సేనాధిపతి ఆ దిన్నె దగ్గరకు చేరుకొని ఆ దృశ్యాన్ని కనులారాగాంచి మహదానందభరితుడైనాడు.ఆ పుట్టకు పూజాధి కార్యక్రమాలు నిర్వహించి పుట్టను త్రవ్వించగా లోపల సాక్షాత్తు శ్రీరామ భక్తాగ్రేసరుడైన హనుమంతుని విగ్రహం బయల్పడింది.స్వామివారి నామస్మరణ చేస్తూ పూజలు జరిపి తమ రాజుకు ఈ విషయాన్ని తెలియబరచినారు.

కాటమరాజు ఆజ్ఞానుసారం స్వామి వారి విగ్రహాన్ని ఆ స్థలంలో ప్రతిష్ఠింపచేసినారు. అప్పుడు స్వామివారికి పాలపాటి గిన్నె అని నామకరణం చేశారు. ఒక్కరోజులోనే ఆంజనేయస్వామి వారి గుడి కట్టినారు.మూత వేయుటకు సమయం చాలక అలాగే నిలిపివేసినారు.పాలుకారి పారినచోట, శ్రీవారి ప్రతిష్ఠ జరిగినదన్న విషయం తెలుసుకొని కదిరి పట్టణం చుట్టు ప్రక్కల గల గ్రామస్తులు తండోపతండాలుగా వచ్చి పూజింపసాగినారు. కాలాం తరములో పాలుకారి పారిన దిన్నె పాలపాటిదిన్నెగా ప్రసిద్ధిచెంది నేటికిని సర్వజనులచే ఆరాధింపబడుచున్న భక్తవల్లభుడు పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయుని ఆల యంగా వాసికెక్కినది.ఈ గ్రామానికి సమీపానగల కొక్కం టి పాలేగాళ్ళు తమ భూమిలో ఈ ఆలయం వెలసి వుండటంతో శ్రీ స్వామి మీద ఉన్న భక్తిభావంతో 7.15 ఎకరాల భూమిని స్వామికి మాన్యంగా సమర్పించినారు.

**స్వామివారి ప్రత్యేకత :** భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా శ్రీ పాలపాటి దిన్నె ఆంజనేయస్వామి విరాజిల్లుతున్నాడు.ఈ ఆలయంలో ప్రతి శని,మంగళ వారాల్లో స్వామివారిని ప్రత్యేక అలంకరణగా తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.శ్రావణమాస ఉత్సవాలలో స్వామివారిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల మండలాల భక్తులే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు తండోప దండాలుగా తరలివస్తారు. కోరుకున్న కోరికలు తీరిన అనంతరం భక్తులు స్వామివారికి ముడుపులు చెల్లించుకుంటారు.ఈ ఆలయంలో స్వామివారిని అలంకరి ంచినఅనంతరం భక్తులు కోరుకున్న కోరికలు తీరుతాయా లేదా తెలుసుకోవడానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. భక్తులు తమ కోరిక నెరవేరాలని మనసులో స్వామివారిని వేడుకుంటూ స్వామివారి ఎదుట నిలుచుంటే తమ కోరిక నెరవేరేది అయితే స్వామివారి కుడి చేయి నుండి పూలు కింద పడటం,కోరిక నెరవేరకపోతే స్వామి వారి ఎడమ చేయి నుండి పూలు కింద పడటం వంటి పూజలు నిర్వహిస్తారు.దీనిని భక్తులు అధిక సంఖ్యలో నమ్ముతారు.

**స్వామివారి ఆలయానికి చేరుకోవడం ఎలా..?** ప్రసి ద్ధిగాంచిన పాలపాటి దీన్నే ఆంజనేయస్వామి ఆలయానికి ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు సౌకర్యాప్తం కదిరి ఆర్టీసీ బస్టాండ్ నుండి శ్రావణమాసాలలో ప్రతి శనివారం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తారు.కదిరి నుండి సుమారు 13 కిలోమీటర్లు దూరంలో స్వామివారు వెలసి ఉన్నారు.కదిరి నుండి మదనపల్లికి వెళ్ళు 42వ జాతీయ రహదారినల్లచెరువు(పాతరైల్వేస్టేషన్)నుండి పోలేవాండ్ల పల్లి రోడ్డు నందు స్వామి వారు వెలసి ఉన్నారు.ద్విచక్ర వాహనం, బస్సులు తదితర వాహనాల ద్వారా వెళ్ళవచ్చు.

**భక్తులకు ఏర్పాట్లు :** మండల పరిధిలో వెలసిన శ్రీ పాలపాటి దీన్నే అంజనేయ స్వామి ఆలయంలో శ్రావణమాస శనివారాలలో భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తారు.ప్రతి శనివారం సంస్కృతిక కార్యక్రమాలు,చాందిని బండ్లు, కోలాటాలు పులి పేరట వంటి సాంప్రదాయ కార్యక్రమాలతో పాటు ఆలయంలో భక్తుల కోసం నిత్య అన్నదానం,వైద్య సిబ్బంది,భక్తులు అసౌకర్యాలకు గురికాకుండా పోలీసు వారి భద్రత తదితర ఏర్పాట్లు ఉంటాయి.



**శ్రావణమాసం ఉత్సవాలు :** పాలపాటి దిన ఆంజ నేయస్వామి ఆలయంలో శ్రావణమాసంలో ప్రతి శనివా రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.ఈ ఏటా ఈనెల 26న మొదటి శనివారం,02.08.25న రెండవ శనివారం, 09.08.25న మూడవ శనివారం, 16.08.25న నాలుగవ శనివారం, 23.08.25 ఐదవ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.




# రాష్ట్రంలో క్యాన్సర్ విస్తృతి పక్కా అంచనా కోసం ఎన్సీడీ 4.0 సర్వే

- ఎన్సీడీ 3.0 సర్వేలో క్యాన్సర్ వ్యాప్తి తక్కువగా ఉన్నట్లు వెల్లడి
- పటిష్టంగా మరోసారి సర్వే చేయాలన్న రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్
- అందరూ సమన్వయంతో సైనికుల్లా పనిచేయాలన్న మంత్రి



**అనంతపురం జులై 24 మనం న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధి విస్తృతిపై మరింత సమగ్రంగా సర్వే చేపట్టాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. అసంక్ర మిక వ్యాధుల వ్యాప్తిని అంచనా వేయడానికి చేపట్టిన ఎన్సీడీ 3.0(నాన్ కమ్యునకబుల్ డిసీజెస్ ) సర్వేలో వెల్లడి కావడం జరిగింది. ఈ ఫలితాలు, అనుభవాల నేపథ్యంలో క్యాన్సర్ వ్యాధి ప్రబలడంపై పూర్తిగా దృష్టిని కేంద్రీకరించి ఎన్సీడీ 4.0 ను సెప్టెంబరు నుంచి చేపడతామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గురువారం వెల్లడించారు. ఎన్సీడీ 4.0 సర్వేను పటిష్టంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది శిక్షణ కోసం చినకాకానిలోని హాయ్ ల్యాండ్‌లో జరుగుతున్న మూడు రోజుల వర్క్ షాపులో మంత్రి గురువారం ప్రసంగించారు.

**ఎన్సీడీ 4.0 ఎందుకు?**: దేశవ్యాప్తంగా మరణాలకు నాలుగవ ప్రధాన కారణమైన క్యాన్సర్ కు సంబంధించి ఎన్సీడీ 3.0లో రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాప్తికి సంబంధించి వెల్లడైన ఫలితాల్ని సమీక్షించామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో క్యాన్సర్ తక్కువగా ఉన్నట్లు ఫలితాలొచ్చాయని, దీనికి కారణాలను సమగ్రంగా పరిశీలించి మరో సర్వే చేపట్టాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్సీడీ 3.0లో భాగంగా 4.10 కోట్ల మందిని స్క్రీనింగ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. గతేడాది నవంబరు 14న ప్రారంభమైన సర్వేలో ఇప్పటి వరకు దాదాపు మూడు కోట్ల మందిని పరీక్షించినట్లు మంత్రి తెలిపారు. నోటి క్యాన్సర్ కు సంబంధించి 2.90 కోట్ల మందిని, రొమ్ము క్యాన్సర్‌కు సంబంధించి 2 కోట్ల మందిని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌కు సంబంధించి 2 కోట్ల మందిని స్క్రీనింగ్ చేశా మని ఆయన వెల్లడించారు. ఈ స్క్రీనింగ్ ఫలితాల మేరకు ఈ మూడు రకాల క్యాన్సర్లు స్క్రీనింగ్ చేసిన వారిలో దాదాపు 0.35 శాతం మేరకే వ్యాధి నిర్ధారణ అయినట్లు వెల్లడైందన్నారు.ఈ ఫలితాలు దేశవ్యాప్తంగా క్యాన్సర్ ఉధృతితో పోల్చినప్పుడు బాగా తక్కువగా ఉన్నట్లు తెలిసిందని మంత్రి అన్నారు.ఈ ఫలితాలకు క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజల్లో తగు మేరకు అవగాహన లేకపోవడమే కారణమన్నారు. క్షేత్ర స్థాయిలో స్క్రీనింగ్ చేసే వారిలో నైపుణ్య లోపం, స్క్రీనింగ్ చేయడానికి రూపొందించిన సుదీర్ఘ ప్రశ్నావళి, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణైతే ఎదురయ్యే సామాజిక అనుభవాల పట్ల అపోహలు ప్రధాన కారణా లుగా తేలినట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరిం చారు. ఇప్పటి వరకు నిర్దేశించుకున్న జనాభాలో 70 శాతానికి స్క్రీనింగ్ జరిపినట్లు ఆయన చెప్పారు. క్షేత్ర స్థాయి కార్యకర్తల మధ్య సరైన సమన్వయం లేకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణా లోపం కూడా తక్కువ స్థాయిలో క్యాన్సర్ వ్యాధిని సూచించడానికి కారణాలని ఆయన పేర్కొన్నారు.

**ఎన్సీడీ 3.0 ప్రయోజనాలు:** ఎన్సీడీ 3.0 సర్వేలో వెల్లడైన ఫలితాలపై కొంత మేరకు సందేహాలున్నా, ఈ సర్వేతో పలు ప్రయోజనాలు చేకూరా యని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఎన్సీడీ 1.0 సర్వే పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్సీడీ 2.0 కొంత మేరకు విజయం సాధించిందని, ఎన్సీడీ 3.0 డిస్టింక్షన్‌తో పాస్ కాకున్నా మంచి మార్కులొచ్చాయన్నారు.ఈ నేపథ్యంలో ఎన్సీడీ 4.0ను ప్రమాణాల మేరకు పూర్తి విజయం సాధించేలా అందరూ సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సత్యకుమార్ సూచించారు. దేశ వ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో క్యాన్సర్ వ్యాప్తిపై సర్వే చేపట్టిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ కు ఘనత దక్కిందన్నారు. ఈ సర్వేల వలన వ్యాధి ప్రబలత స్థాయి వేగాన్ని గుర్తించ గలుగు తున్నా మన్నారు.క్యాన్సర్ వ్యాధి వ్యాప్తిపై వచ్చిన ఫలితాలతో ఎన్సీడీ 3.0 విఫలమైనట్లు అంచనాకు రావడం సరికాద న్నారు. సర్వే ప్రగతికి సంబంధించి ఎదురైన ప్రతిబంధకా లను అధిగమిస్తూ 3 కోట్ల మందిని స్క్రీనింగ్ చేయడం ఆహ్వానించదగ్గ పరిణామమన్నారు. ఇందుకోసం వివిధ స్థాయిల్లో పనిచేసిన సిబ్బంది అందరూ అభినందనీయు లని మంత్రి అన్నారు. ఎన్సీడీ 3.0 సర్వేతో వ్యవస్థాగత పటిష్టత, లోపాలు, చేపట్టాల్సిన సంస్కరణల పట్ల అవగాహన కలిగిందన్నారు. ఈ అను భవాలు ఎన్సీడీ 4.0 సర్వేను లోపరహితంగా నిర్వహిం చడానికి దోహదం చేస్తాయని మంత్రి అన్నారు.

**ఎన్సీడీల భారం..** రాష్ట్రంలో 10 ప్రధాన వ్యాధులు అనా రోగ్య భారానికి కారణం కాగా అందులో 6 అసంక్రమిక వ్యాధులేనన్నారు. దీన్నిబట్టి ఈ వ్యాధుల్ని అరికట్టాల్సిన ఆవశ్యకత స్పష్టమవుతోందని మంత్రి సత్యకుమార్ యాదవ్ వ్యాఖ్యానించారు. అసంక్రమిక వ్యాధుల భారం జాతీయస్థాయిలో 58 శాతం కాగా, ఇది రాష్ట్రంలో 63 శాతంగా ఉందన్నారు. ఈ వ్యాధులు జాతీయ స్థాయిలో 65శాతం మరణాలకు దారితీస్తుండగా రాష్ట్రంలో ఇది 68 శాతంగా ఉందంటూ మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు.

**స్వానుభవం...**క్యాన్సర్ వ్యాధి కారణంగా తల్లిని, తోబుట్టువును కోల్పోయిన తనకు ఈ వ్యాధి విషమ పరిణామాల పట్ల పూర్తి అవగాహన ఉందన్నారు. అటువంటి స్వానుభవంతో ఈ వ్యాధిని అరికట్టడానికి తాను శాయశక్తులా పనిచేస్తున్నట్లు మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఏడాదీ దాదాపు 75,000 కొత్త క్యాన్సర్ కేసులు వెల్లడి అవుతున్నా యన్నారు. సాలీనా 30 వేల మంది మరణిస్తున్నారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే 70 శాతం స్క్రీనింగ్‌లక్ష్యాన్ని చేరుకున్న ఎన్సీడీ 3.0ని ఈ సంవత్సరం ఆగస్టు వరకు కొనసాగిస్తామన్నారు. సెప్టెంబరు నుంచి ఎన్సీడీ 4.0ను పక్కా ప్రణాళికలతో, సరైన సమన్వయం, పర్యవేక్షణతో, క్షేత్ర స్థాయి నైపుణ్యాల పెంపుతో, సమగ్ర స్క్రీనింగ్ ప్రక్రియకు అవసరమైన సంస్కరణల ఆధారంగా చేపడతామని మంత్రి వెల్లడించారు.



# మరో 20 ఏళ్లు బాబే సీఎంగా ఉంటే... స్వర్ణాంధ్ర సాధ్యం

- వైసిపి పాలకులు ఏపీకి రాజధాని ,పోలవరం లేకుండా చేశారు
- త్వరలో రైతుల ఖాతాకు అన్నదాత సుఖీభవ డబ్బులు
- ముఖ్యమంత్రి చంద్రబాబాబే రాష్ట్రానికి సంపద సృష్టి కర్త...ఏపీనీ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు
- బొంతలపల్లి పంచాయతీలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వెల్లడించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**పుట్టపర్తి జులై 24 మనం న్యూస్ :** గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిగా నాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విమర్శించారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలం బొంతలపల్లి పంచాయతీలోనీ ఇంటింటికి కూటమి ప్రభుత్వ పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వెల్లడించారు. బొంతలపల్లి పంచాయతీ విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ టపాసులు కాలుస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని ,పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రజలకు ఇచ్చిన హామీల్లో తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో చదివే ప్రతి విద్యార్థికి వారి తల్లి ఖాతాలో రూ.15 వేలు ప్రభుత్వం జమ చేస్తోందని తెలిపారు. అంతేకాకుండా 3వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన చేసిన రాష్ట్రం దేశంలో ఒకే ఒక్క ఆంధ్రప్రదేశ్ కే దక్కుతుందని తెలిపారు. అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి కర్తగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ సమర్థవంతమైన సుపరిపాలనను చంద్రబాబు అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల హామీల్లో ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లుమహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. అంతే కాకుండా త్వరలో రైతులకు ఇచ్చిన హామీ మేరకుఏటా రూ.20వేలు పంట పెట్టుబడి సాయం కింద తొలి విడతగా రూ.7000 రూపాయలు రైతు ఖాతాలోఅందజేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకొంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే శక్తి సామర్థ్యాలు ముఖ్యమంత్రులు ఉన్నాయన్నారు. సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వంలో ఏడాదిలో చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రజలకు తెలియజేసి అందులో మంచి,చెడు లను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. 2019 నుంచి 2004 కొనసాగిన వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక చీకటి పాలన సాగిందని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించే సమర్థవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం



కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలోఒకరోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను ఏర్పాటుచేసిపేదలకుమూడుపూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 193 చెరువులు 2 రిజర్వాయర్లను కృష్ణాజిల్లాలతో నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే నా ఆశయం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చారని కొనియాడారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతోందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్రప్రదేశ్ గా మారుస్తున్నారని తెలిపారు.ఎమ్మెల్యే వెంట మండల టీడీపీ కన్వీనర్ పెదబల్లి ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ , మాజీ జెడ్పిటిసి శ్రీ రామ్ నాయక్, బొమ్మయ్య, వెంగళమ్మ చెరువు సింగల్ విండో అధ్యక్షుడు శ్రీరామ్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు పుల్లప్ప, సర్పంచ్ శ్రీనివాసులు , కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మకు వెండి ముఖం చేయించిన అక్కిరెడ్డి కుటుంబ సభ్యులు



**కణేకల్ జూలై 24 మనంన్యూస్ :** కణేకల్,యర్రగుంట గ్రామాల పోలేరమ్మ (కోటయ్య క్యాంప్ ) అమ్మవారికి యర్రగుంట గ్రామానికి చెందిన అక్కిరెడ్డి గారి హనుమంతరెడ్డి భార్య శారద వారి కుటుంబ సభ్యులు అమ్మవారి కు రూ.45 వేలు విలువ చేసే 35 తులాల వెండి మొహం,3 వేల 500 రూపాయల విలువగల హారం అమ్మవారికి సమర్పించి సాంప్రదాయ బద్దంగాపూజాకార్యక్రమంనిర్వహించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.ఈ నేపథ్యంలో గురువారం రోజున అనగా 24 జూలై 2025 అమావాస్య కావడం తో అక్కిరెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమ్మాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా అమ్మవారి ఆశీస్సులతో వారి కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో అష్టఐస్వర్యాలతో తులాతుగాలని ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, భక్తులు దీవించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమే విడుదల చేయాలి

ఏఐటియుసి నేతల డిమాండ్



**అనంతపురం జులై 24 మనంన్యూస్ ప్రతినిధి :** ప్రభుత్వ హాస్పిటల్, మెడికల్ కళాశాల, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నర్సింగ్ కళాశాలలో పనిచేసే శానిటేషన్ కార్మికులకు పెండింగ్లో ఉన్న మూడు నెలల వేతనాలు తక్షణమేవిడుదలచేయాలని,అలాగేఈ.ఎస్.ఐ, ఈ.పి.ఎఫ్. సమస్యలు పరిష్కరిం చాలని ఏ.ఐ.టి.యు.సి నేతలు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం ఏ.పి. మెడికల్ ఎంప్లాయిస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనంతపురం ప్రభుత్వ సర్వజన అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మరామ్ కు వినతిపత్రం సమర్పించారు. ముఖ్యంగా కార్మికులకు పని ఒత్తిడి తగ్గించాలని, జీతాలు పెంచాలన్నారు. శానిటేషన్ కార్మికులతో సంబంధం లేని ఇతరత్రా పనులు చేయిస్తున్నారన్నారు.. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించని కాంట్రాక్టర్లపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వికే కృష్ణుడు, మెడికల్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి.చిరంజీవి వెంకటేష్, మెడికల్ యూనియన్ నాయకులు భార్గవి, మంజుల, కుళ్లాయమ్మ, పద్మ, ఆసులత,పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

ఎంపీడీవో రాజేంద్రప్రసాద్



**అగళి,జులై 24 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సమావేశపు భవనము నందు రేపు (శనివారం) ఉదయం 10:30 గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈసమా వేశానికి జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు,మండల అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, కోఆప్షన్ సభ్యులు, ఎంపీటీసీలు, సర్పంచులు,తదితర ప్రజాప్రతినిధులు,తప్పక హాజరు కావలసినదిగా కోరారు.అలాగే పంచాయతీ కార్యదర్శులు,ఇతరఅన్నిశాఖలమండలస్థాయి అధికారులు,ప్రగతి నివేదికలతో తప్పక హాజరుకావాలని తెలిపారు. అట్లు హాజరుకాని అధికారుల వివరాలను తగుచర్యల నిమిత్తం జిల్లాఉన్నత అధికారులకు సమర్పిస్తామని తెలియజేశారు

## రామాలయ నిర్మాణం ప్రధాన గోపురంకు నవధాన్యాలు సమర్పణ



**నల్లచెరువు జులై 24 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని రామాలయం పునర్నిర్మాణంలో భాగంగా గురువారం ఆలయ గోపురంపూజ విధానంలో భాగంగాపై భాగానగల కలశంలో ప్రత్యేకంగా పూజించిన నవధాన్యాలను, ముత్యం,పగడం, బంగారం,పంచలోహాలను కలశంలో వేసి ఆలయ అర్చకుల సమక్షంలో ఆలయ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు.మొదటగా ఆలయంలోని శ్రీ సీతారామ చిత్రపటానికి పూజ చేసి, హారతిలో నవధాన్యాలను పంచలోహాలను భక్తులు సమర్పించిన కానుకలని హారతిలో వేసి వాటికి ప్రత్యేక పూజలు చేసి, సూర్య భగవానుని ఆశీస్సులుతో ఆలయ పైభాగన గల గోపురం కలశం భాగంలో వేశారు. ఈ సందర్భంగా ఆలయ సభ్యులు మాట్లాడుతూ ఇక్కడ నిర్మిస్తున్నటువంటి రామాలయానికి ప్రతి ఒక్కరూ కూడా ఆలయ నిర్మాణానికి తమ వంతు విరాళాలు అందజేయాలని కోరారు.ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని, విజ్ఞప్తి చేశారు.ఈ పూజా విశిష్ట కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నల్లచెరువు మండలం మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, పడుచూరి రామనాథం,పరుచూరి నగేష్ కుమార్, వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దశరథ రామయ్య నాయుడు, మద్దిమడుగు సర్పంచ్ రమణారెడ్డి,జెసిబి మహేశ్వర్ రెడ్డి, ఆలయంలో ఉంటూ ప్రధాన సేవలు అందిస్తున్న వేమయ్య, మురళి, కేసీ వెంకటనారాయణ, జింకా లక్ష్మీనారాయణ, మేకల ఓబులప్ప, ఆవుల శ్రీరాములు, బూచుపల్లి గోవి ంద్ రెడ్డి,చంద్రారెడ్డి,వెంకటరమణ గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా మహాసభల పోస్టర్లు విడుదల...



**సోమందేపల్లి టౌన్ జూలై 24 మనం న్యూస్ :** మండల కేంద్రంలో పాత హై స్కూల్ నందు సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా మహాసభల పోస్టర్లు గురువారం విడుదల చేయడం జరిగింది. శ్రీ సత్య సాయి జిల్లా రెండవ మహాసభలు ఈనెల జూలై 31, ఆగస్టు 1 తేదీన ధర్మవరంలో జరగనున్నట్లు తెలిపారు. నాటి కార్యక్రమానికి సభాధ్యక్షులు గాకామ్రేడ్ వేమా యాదవ్, ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శికామ్రేడ్ కే రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ శాసనసభ్యులుకామ్రేడ్ పి రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కార్య వర్గ సభ్యులుకామ్రేడ్ డి జగదీష్, సి జాఫర్, సిపిఐ జిల్లా కార్యదర్శి అనంతపురం, కామ్రేడ్ ఏ కాటమయ్య, రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జింక చలపతి, చేనేత చేతివృత్తుల రాష్ట్ర అధ్యక్షులుకామ్రేడ్ ముసుగు మధు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ధర్మవరం పాల్గొంటారు అన్నారు. ఈ కార్యక్రమానికిప్రతి చేనేత కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, ప్రజలు తదితరులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్లు విడుదల చేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శి ఎస్ చాంద్ బాషా,సహాయ కార్యదర్శి అంజనమ్మ, మండల కమిటీ సిపిఐ సభ్యులు షీలా నారాయణస్వామి, క్లస్టర్ఈడిగ నాగరాజు, చంద్రశేఖర్, మంచే పల్లి మల్లేష్, రామాంజనేయులు, తదితరులు ఉన్నారు.

## బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీలో టాలెంట్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్



**గోరంట్ల,జూలై 24 మనంన్యూస్ :** బెస్ట్ ఇన్నోవేషన్ యూనివర్సిటీ విజయవంతమైన టాలెంట్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించింది, వివిధ పరిశ్రమల నుండి అగ్రశ్రేణి కంపెనీలను ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో పవన అగ్రిటెక్, లివ్‌పామ్స్, క్యూ-స్పైడర్స్, ఎస్‌విఎన్ టెక్ మరియు సివా అకాడమీ వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి.నియామక డ్రైవ్ ఆకట్టుకునే నియామకాలు ఇంటర్న్‌షిప్ ఆఫర్‌లకు దారితీసింది:పవన అగ్రిటెక్ అగ్రికల్చర్ (ఆనర్స్) నుండి 45 మంది విద్యార్థులను ఇంటర్న్‌షిప్‌ల కోసం ఎంపిక చేసింది. లివ్‌పామ్స్ అగ్రికల్చర్ (ఆనర్స్) నుండి 10 మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లను అందించింది మరియు ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ స్థానాలకు కూడా వారిని ఎంపిక చేసింది.క్యూ-స్పైడర్స్ 2025 బ్యాచ్ బి.టెక్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) నుండి 10 మంది విద్యార్థులను అభివృద్ధి పాత్రల కోసం నియమించు కుంది.ఎస్వీఎన్ టెక్ బి.టెక్ (ఏ ఐ) నుండి 5 మంది విద్యార్థులను ఎంపిక చేసింది.అందించే అత్యధిక వేతన స్కేల్ 5 ఎల్ పి ఏ (సంవత్సరానికి లక్షలు), ఈ నియామక డ్రైవ్ విశ్వవిద్యాలయ విద్యార్థులకు ఒక ముఖ్యమైన మైలురాయిగా మారింది, ఈ కార్యక్రమం బెస్ట్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయవిద్యార్థులకు అందుబాటులో ఉన్న బలమైన పరిశ్రమ సంబంధాలు కెరీర్ అవకాశాలను ప్రదర్శిస్తుందన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీగా జాతీయ స్థాయిలో గొట్లూరు ఎంపిక



**ధర్మవరం జులై 24 మనంన్యూస్ :** ధర్మవరం మండల పరిధిలోని గొట్లూరు గ్రామ పంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగాకేంద్ర ప్రభుత్వం అధికార పూర్వకంగా ప్రకటించింది. గురువారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తమ పంచాయతీల జాబితాలో గొట్లూరు పంచాయతీ ఉండడం తమకు గర్వ కారణమని గొట్లూరు గ్రామ ప్రజలు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు గ్రామ పంచాయతీలు ఎంపిక కాగా వాటిలో గొట్లూరు గ్రామం ఉండడం గొప్ప విశేషమని సంబంధిత అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టు 15న ఎర్రకోటలో జరిగే స్వాతంత్య దినోత్సవ వేడుకలకు హాజరుకావాలని గొట్లూరు సర్పంచ్ పిట్టా నరసమ్మకు ఆహ్వానం అందింది. ఈ గ్రామంలో ఇంటింటికి తాగునీరు అందించడం, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించారు. బహిరంగ మలవిసర్జన రహిత గ్రామంగా తయారు చేశారు.చెత్త సేకరణలో ప్రజల భాగస్వామ్యం అధికంగా ఉండడంతో గొట్లూరు ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, గ్రామ ప్రజలు సర్పంచు పిట్టా నరసమ్మను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

## డీలర్ల సంఘం అధ్యక్షుడిగా పిట్టా రామకృష్ణారెడ్డి ఏకగ్రీవ ఎంపిక



**ఓడి చెరువు, జులై 24, మనంన్యూస్:** ఓడి చెరువు మండల డీలర్ల సంఘం అధ్యక్షుడిగా పిట్టా రామకృష్ణారెడ్డి ( రాజారెడ్డి ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారంస్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించిన డీలర్ల సమావేశంలో మండల డీలర్ల సంఘం కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టా రామకృష్ణారెడ్డి ( రాజారెడ్డి ) ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ రెడ్డి మామిళ్ళకుంట్లపల్లి,ఉపాధ్యక్షుడిగా షమూన్ (కొండకమర్ల), ట్రెజరర్‌గా బాబా ఫక్రుద్దీన్ (బాబాసాహెబ్ పల్లి) కార్యదర్శులుగా డ్రిప్ నాగరాజు (తంగేడు కుంట), బొమ్మరాజు (దొన్ని కోట వారి పల్లి),నాగేంద్ర (మిట్టపల్లి) ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యవర్గాన్ని తోటి డీలర్లు పూలమాలలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరూ డీలర్లు పాల్గొనడం జరిగింది.

# గోరంట్లలో ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



**గోరంట్ల జూలై 23 మనం న్యూస్ :** చౌడేశ్వరీ దేవి జయంతి అనేది హిందూ దేవత అయినచౌడేశ్వరిఅమ్మవారి జన్మదినాన్ని జరుపుకునే ఒక పండుగ, దీనిని తొగటవీర క్షత్రియులు కులదేవతగా పూజిస్తారు. ఈ జయంతిని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు, హెూమాలు, అలంకరణలతో ఘనంగా నిర్వహిస్తారు. ఆషాడ మాసం చివరి రోజు అమావాస్య రోజున చౌడేశ్వరి దేవి జన్మించిందని ఆరోజున చౌడేశ్వరి దేవి జయంతిని ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల్లో ఘనంగా నిర్వహిస్తారు. ముఖ్యంగా చౌడేశ్వరి జయంతి వేడుకలు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం, గుంతకల్లు, ఉరవకొండ, తాడిపత్రి, శింగనమల, కళ్యాణదుర్గం, రాయదుర్గం ప్రాంతాలలో, అలాగే కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలలో ఈ జయంతిని ఘనంగా నిర్వహిస్తారు. చౌడేశ్వరి జయంతి సందర్భంగా ప్రతిఏటా సంప్రదాయ బద్ధంగా జరిగే పుట్టినరోజు వేడుకల్లో భాగంగా గోరంట్ల పట్టణంలో ప్రధాన రహదారి గాంధీ సర్కిల్ సమీపంలో ఉన్న చౌడేశ్వరి ఆలయంలో చౌడేశ్వరి ఆలయ ట్రస్ట్ సభ్యులు మరియు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి సుప్రభాత సేవ చేశారు. తర్వాత పలు అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో విశేషంగా అలంకరించారు. అనంతరం అష్టోత్తర నామావళి, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన,మహామంగళహారతి,తదితర కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవార్ల దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చౌడేశ్వరి దేవి జన్మ దినాన్ని క్లుప్తంగా వివరిస్తూ....రాక్షసులను సంహరించుటకై ఆదిశక్తి యోగమాయచే విష్ణవంశమున మహిషాసురునకు కుమార్తెగా జన్మించిందని,పితృగండమున ఉద్భవించుటచే



ఆమెఒకశిలామందసమునబంధించి భూస్థాపితము చేసారని,శివుడు త్రిపురాసుర సంహారముచేయగా రాక్షసులు విజృంభించి శివుని చీకాకుపరచారని, ఆయుద్ధమున మిక్కిలి అలసిపోయిన శివుడు, ఆదిశక్తి భూస్థాపితము చేయబడిన ప్రదేశమునకు వచ్చి తన నుదుటి చమటను వ్రేలితో నూడ్చి అచట విడిచాడని అప్పుడామె చమటబిందువులచే శిలా మందసము బ్రద్ధలై అందులో నుండి ఘోరభీకర రూపంలో శ్రీ వీర చౌడేశ్వరి ఉద్భ వించిందని, శివుడామెను రాక్షస సంహారిణి యగుదువని, పుత్రికగా నెరంగి, ఆమెకు ఖడ్గ, డమరుక, భిండివాల,చక్ర, త్రిశూల, పాశంబు మొదలుగా గల ఆయుధముల నొసంగి, ఆమెను ఆశీర్వదించాడని ఆలయ అర్చకులు తెలిపారు



# ఆర్డిటి హాస్పిటల్లో దళిత నర్సుపై కుల వివక్షత

**కళ్యాణదుర్గం జులై 24 మనం న్యూస్ :** దేవుడితో సమానమైన విన్సెంట్ ఫెర్రర్ బడుగు బలహీన వర్గాల కోసం వారి కష్టాలు తీర్చడం కోసం నిరుపేదల కోసం కళ్యాణదుర్గం లో హాస్పిటల్లో నిర్మించి పేదలకు అందుబాటులో ఉండే విధంగా హాస్పిటల్ నిర్మించినారు కానీ ఆయన ఆశయాలను అమ్ము కాస్తూ ఇప్పుడు ఆర్డిటి హాస్పిటల్ లో జరుగుతున్న దారుణాలు ముఖ్యంగా దళితుల స్టాప్ పై ఎక్కువగా వారిపై కుల వివక్ష ఎన్ ఐ సి యు వారికి సంబంధించి దళితులైన నర్సు పై ఆధిపత్య కులం నర్సు లైన ఇంచార్జ్ వారు కేవలం నిందలేస్తూ చేయని తప్పులకు బలవంతంగా లెటర్లు రాయించుకొని వారిపై జాబ్ మానేసేలా ఒత్తిడి తెస్తున్న ఇంచార్జ్ నర్సులుకలిసి లక్ష్మీదేవి అనే స్టాప్ నర్స్ పై కులం పేరున వివక్షతో



హేళన చేస్తూ దానిని పని చేయలేదు అని సాకు చూపి వేధిస్తున్న సిబ్బంది ఆర్డిటి హాస్పిటల్ డైరెక్టర్ రవి ప్రసాద్ కి కంప్లైంట్ చేస్తే నా హాస్పిటల్ నా ఇష్టం బయటకు పోండి అని అవమానపరిచిన డైరెక్టర్ రవి ప్రసాద్ఇంచార్జుల మాటలు నమ్మి డాక్టర్ అశోక్ లక్ష్మీదేవి అనే నర్సు ను ఉదయం 9 గం నుండి మధ్యానం 12 వరకు వార్డు బయట ఉంచి ఆమెను కుల వివక్షతో హాస్పిటల్ బయట నిలబెట్టిన డైరెక్టర్ రవి ప్రసాద్ డాక్టర్ అశోక్ అంతే కాక నువ్వు ఈ హాస్పిటల్లో ఉండకూడదు అని హేళనతో నిందించిన డాక్టర్ అశోక్ ఏ విచారణ చేయక తప్పుడు ఆరోపణలు పేరుతో ఇరువురిని తప్పులను సరిదిద్దక కేవలం లక్ష్మీదేవి నర్స్ పైన తప్పు చూయిస్తూ నువ్వు బయటకు వెళు ్ళ అని అవమానపరిచారు అంతేకాకుండా హాస్పిటల్లో పనిచేసిన వంటి ఎస్సీ ఎస్టీ మహిళలపై అవమానాలు చాలా జరుగు తున్నాయి ఇవి బయటకు వెళితే మీ ఉద్యోగాలు పోతాయి అనిబెదిరిస్తున్నారు కావున మంచో ఫెర్రర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి మాదిగ నర్సులకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాము

# స్వచ్ఛమైన వాతావరణం మానవ హక్కు

- అంతర్జాతీయ న్యాయస్థానం కీలక తీర్పు - కరువు జిల్లాలో పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం సహకరించాలి
- కోట్ల కొలది మొక్కలు జీవరాసులు అడవులలో దగ్ధం కాకుండా కాపాడటానికి మా సంస్థకు సహకారం అందించాలి
- పది రూపాయలకు ఒక మొక్కను సంరక్షించొచ్చు తద్వారా 74 లక్షల విలువ చేసే సంపదను ప్రజలకు అందించవచ్చు

**కొత్తచెరువు జూలై 24 మనం న్యూస్ :** స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమగ్ర మైన పర్యావరణం మానవ హక్కు అని అంతర్జా తీయ న్యాయస్థానం ప్రకటించింది. భూగోళాన్ని వాతావరణ మార్పుల నుంచి పరిరక్షించేందుకు చర్యలు చేపట్టని దేశాలు అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించినట్టేనని కోర్టు స్పష్టం చేసింది. పెరిగిపోతున్న భూతాపం నేపథ్యంలో వాతావరణ మార్పుల కారణంగా తాము చేయని తప్పిదానికి బలై నష్టపోతున్న దేశాలు అందుకు నష్ట పరిహారం పొందడానికి అర్హత కలిగివున్నాయని కూడా అంతర్జాతీయ కోర్టు పేర్కొంది. వాతావరణంలో సంభవిస్తున్న మార్పుల్ని నిలువరించేందుకు ప్రతి దేశం తీసుకోవాల్సిన చర్యలు, అలా చర్యలు తీసుకోని దేశాలపై చేపట్టాల్సిన చర్యలు అనే అంశంపై బుధవారం వెలువరించిన తీర్పులో కోర్టు ఈ అభిప్రా యాలను వ్యక్తీకరించింది. కోర్టు



ప్రముఖ పర్యావరణ వేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు

వెలువరించిన ఈ 500 పేజీల తీర్పు. అంతర్జాతీయ పర్యావరణ పరిరక్షణోద్యమంలో ఒక కీలక మలుపు కాగలదని భావిస్తున్నారు. "ఇతర మానవ హక్కుల్ని ఆస్వాదించాలంటే స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన, సమగ్రమైన వాతావరణం ప్రతి ఒక్కరికీ వర్తించే మానవహక్కు కావాలి" అని దేశంలోని రెండవ కరువు జిల్లాలో లక్షల ఎకరాలు కోట్ల కొలది మొక్కలు అడవులలో కాలిపోవడం వాటిని చూస్తూ ఉండడం మూర?పు చర్య అని పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు పేర్కొన్నారు. పర్యావరణ సంక్షోభం భూగోళంపై జీవజాల మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోందని, లక్షల ఎకరాల అడవులు అగ్నికి ఆహుతి కావడం ఆరోగ్యానికి ముప్పుగా పరిణమించిందని ఆయన అన్నారు. పై కోర్టు తీర్పును అనుసరించి ఉమ్మడి అనంతపురం జిల్లాలలో కూడా చెట్లను అడవులను కాపాడుకోవడానికి ప్రభుత్వం మేము చేస్తున్న ప్రయత్నానికి సహకరించాలని పది రూపాయలకే అడవులలో సహజసిద్ధంగా పెరిగే మొక్కను రక్షించి 74 లక్షలు విలువ చేసే సంపదను అందించగలమని వారు తెలియజేశారు. ప్రపంచ వ్య వనువాతు ద్వీపదేశం దాఖలుచేసిన వ్యాజ్యంపై కోర్టు ఈ తీర్పు వెలువరించిందనీ ఆయన తెలియజేశారు.

# శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

### ఘనంగా నిర్వహించిన ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి



**ఆమడగూరు జులై 24 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా ఆమడగూరు మండల కేంద్రం నందు వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవాలయం నందు అమ్మవారి జయంతి వేడుకలను ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. తెల్లవారు జామున శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పంచామృత మహాభిషేకము గణపతి పూజ నవగ్రహ పూజ సుదర్శన పూజ మరియు మహా పూర్ణాహుతి మహా మంగళహారతి ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆలయ ధర్మకర్త అమ్మవారి జయంతి వేడుకలను దృష్టిలో ఉంచుకొని అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ఆటోలో మైక్ ని ఏర్పాటు చేసుకొని మంగళ వారం మరియు బుధవారంప్రతి గ్రామానికి తెలిసేలా ప్రచారం చేసి, ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని, వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు మంచినీటి సదుపాయాన్ని మరియు అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలియజేయడం జరిగినది. అదేవిధంగా గురువారం ఉదయము నుంచే చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు కాయలు, పండ్లు, పూలు, ఫలహారాలతో అమ్మవారిని అలంకరించి అమ్మవారి ఆశీస్సులు పొందడం జరిగినది. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి వచ్చిన భక్తులు మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవాలయం నందు ఇలాంటి పూజలు కానీ,వేడుకలు కానీ,అన్నదాన కార్యక్రమాలు కానీ, ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి వచ్చినప్పటి నుంచి అందుబాటు లోఉన్నాయనిసంతోషంవ్యక్తం చేయడం జరిగింది. ఇంతకుముందు ఉన్నటువంటి ఆలయ ధర్మకర్తలు ఎవరు కూడా ఇలాంటి జయంతి వేడుకలు కానీ,పూజలు కానీ, సరైన రీతిలో చేసేవారు కాదని తెలియజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి





మాట్లాడుతూ భక్తులు చెప్పినటువంటి మాటలు విన్న తర్వాత అమ్మ వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని అష్ట ఐశ్వర్యాలతో భోగభాగ్యాలతో ప్రజలుబాగుండాలనిఅమ్మవారిని కోరుకుంటు న్నాను అని తెలియజేయడం జరిగి నది. అలాగే అమ్మవారి రథోత్సవంలో భాగంగా రథచక్రాలు అతి త్వరలో అందుబాటులో ఉంటాయని వాటిని కూడా16గ్రామాలవీధుల గుండా పూజలందుకొని రావడం జరుగుతుందని భక్తులకు తెలియజేయడం జరిగినది. ఈ జయంతి వేడుకల కార్యక్రమం నం దుచుట్టుపక్కల గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనిఅమ్మవారిఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు అన్నప్రసాదాలు అందుకోవడం జరిగినది.

## మలుగూరు చౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**హిందూపురం జులై 24 మనంన్యూస్ :** హిందూపురం రూరల్ మలుగూరు గ్రామం చెరువు కట్ట కింద పచ్చని పొలాల్లోవెలిసిన అతి పురాణతమైన శ్రీ చౌడేశ్వరి దేవాలయంలో చౌడేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా అశేష జన సందోహం నడుమ అమ్మ వారి ప్రియ భక్తురాలు లక్ష్మీ దేవమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు,గత కొన్ని సంవత్సరాల క్రితం రాతి బొమ్మలు ఆవిర్భవించాయి, గ్రామస్తులు ఆ ప్రాంతంలో చిన్నపాటి దేవాలయాన్ని ఏర్పాటు చేసి చౌడేశ్వరి దేవిగా కొలుస్తున్నారు,స్థానిక గ్రామస్తులు తోపాటు సమీప ప్రాంతాల వారు దూర ప్రాంతాల వారు కూడా అమ్మవారిని ఎంతో భక్తి శ్రద్ధలతో కొలుస్తూ కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా భావిస్తున్నారు,అమ్మవారి ప్రియ భక్తురాలు లక్ష్మీ దేవమ్మ ప్రతి శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి వచ్చే భక్తాదులకు అమ్మవారి రూపంలో భక్తి భావాలు ఆధ్యాత్మిక చింతన తెలియజేస్తున్నారు,గురువారం చౌడేశ్వరి దేవి జయంతిని పురస్కరించుకొని మూల్ విరాట్ అమ్మవారి రాతి విగ్రహాలకు అభిషేకాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు,వివిధ రకాల పూలతో అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు,ఈ కార్యక్రమంలో పలువురు భక్తాదులు పాల్గొని అమ్మవారికి పూజలు గావించి తమ భక్తిని చాటుకున్నారు, అనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదాలు అన్నదానం గావించారు.



## ఎర్రకోట వేదికపై ధర్మవరానికి ప్రాతినిధ్యం

### గొట్లూరు సర్పంచ్ నరసమ్మకు అరుదైన గౌరవం

### ఫోన్‌లో అభినందనలు తెలిపిన రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్

### సర్పంచ్ నరసమ్మను సత్కరించిన నియోజకవర్గం ఇంచార్జి హరీష్ కుమార్

**ధర్మవరం జులై 24 మనంన్యూస్ :** ధర్మవరం గొప్పతనం ఢిల్లీలో ప్రతిధ్వనించనుంది.ధర్మవరం మండలం గొట్లూరు సర్పంచ్ నరసమ్మకు అరుదైన గౌరవం లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు గొట్లూరు పంచాయతీ సర్పంచ్ నరసమ్మ కు ఆహ్వానం లభించింది.ఈ అరుదైన గౌరవం లభించడం తన ధర్మవరం నియోజక వర్గానికే గర్వకారణమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.ఆగస్ట్ 15న ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరగనున్న జాతీయ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనే అరుదైన అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు సర్పంచులకు కేంద్ర ప్రభుత్వం కల్పించింది. ఈ ముగ్గురిలో ఒకరుగా, సత్యసాయి జిల్లా - ధర్మవరం నియోజకవర్గం గొట్లూరు గ్రామ సర్పంచ్ శ్రీమతి పిట్టా నరసమ్మ ఎంపిక కావడం జరిగింది. గ్రామస్థాయిలో విశేష సేవలు అందించి, గ్రామాభివృద్ధికి నిబద్ధత చూపిన నాయకురాలిగా నరసమ్మకు కేంద్రం నుండి ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా, ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు, గురువారం గొట్లూరు గ్రామానికి చేరుకొని నరసమ్మ స్వగృహాన్ని స్వయంగా సందర్శించి, ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆమెకు ప్రత్యక్షంగా అభినందనలు తెలిపారు. అలాగే ఆమెను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తో ఫోన్ ద్వారా మాట్లాడించారు, ఫోన్ కాల్ ల సంభాషణలో మంత్రి సత్య కుమార్ యాదవ్, నరసమ్మ ని ప్రత్యేకంగా అభినందిస్తూ మీ కృషికి జాతీయ స్థాయిలో గుర్తింపు లభించటం అభినందనీయమన్నారు.. మీ వంటి ప్రజాప్రతినిధులు గ్రామాభివృద్ధికి స్ఫూర్తి కావాలన్నారు. ధర్మవరం ప్రజల తరఫున తాను గర్వంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం రూరల్ బీజేపీ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బిజెపి సీనియర్ నాయకులు రామకృష్ణ, బోయ నాగయ్య, పోతుకుంట రాజు, పవన్ కుమార్ రెడ్డి, జనసేన చిరంజీవి, రామ్మోహన, జి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ఇచ్చే సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**సింగనమల జులై 24 మనంన్యూస్ :** శింగనమల నియోజకవర్గము ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం గురించి శింగనమల మండల కేంద్రంలో ఎల్విన్ ఎనర్జీ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి నియోజవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మరియు ఎల్విన్ ఎనర్జీ సంస్థ ఎండీ విజయ్ భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇళ్ల పైకప్పుల పై సౌర పలకాలు ఏర్పాటు చేసుకొని సౌర విద్యుత్ పొందడానికి ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకంలో ప్రారంభించినదని పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టీలకు ఉచితంగా సోలార్ పలకాలు ఏర్పాటు చేయడ మైనది. సబ్సిడీతో కూడిన పథకం కొరకు రూ.75,021 కోట్లు కేటాయిం చిందని తెలిపారు. 2 కిలో వాట్ల సామర్థ్యానికి 60%, అంతకు పైబడిన యూనిట్లకు 40% మొత్తాన్ని రాయితీ కింద అందిస్తారు. ఈ పథకం ద్వారా సౌర పలకల అమరిక ఖర్చుపై ప్రభుత్వం రాయితీ పొందవచ్చని,విద్యుత్ బిల్లులు ఖర్చు తగ్గుతుంది. మిగులు విద్యుత్ అమ్మడం ద్వారా సొమ్ము పొందవచ్చు అని తెలిపారు.3 కిలోవాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చు అయితే గరిష్టంగా రూ.78 వేలు రాయితీగా అందిస్తుంది. అవసరమైతే బ్యాంకు రుణము కూడా పొందవచ్చని తెలిపారు. ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తులో తొలి 300 యూనిట్లు లబ్ధిదారుడు ఉచితంగా వాడుకోవచ్చు. మిగిలిన యూనిట్లను నెట్ మీటరింగ్ ద్వారా విక్రయించుకోవచ్చు ఆదాయం కూడా లభిస్తుంది.1 కిలో వాట్ రూ.30 వేలు, 2 కిలో వాట్లకు రూ.60 వేలు, 3 కిలో వాట్లకు రూ.78 వేలు సబ్సిడీ రాయితీ అందుతుందని తెలిపారు. కాలనీవాసుల సంక్షేమ సంఘాలు, బృందంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారు ఉమ్మడి ప్రాంతంలోని విద్యుత్ దీపాలు, వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల కోసం 500 కిలో వాట్ల వరకు రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్న వచ్చును. ఇందుకోసం ఒక్కో కిలోవాటుకు 18 వేల వరకు రాయితీ లభిస్తుందని పేర్కొన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యవస్థ ఏర్పాటుకు సబ్సిడీ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు.రైతులు కూడా సోలార్ విద్యుత్ పంపుసెట్ల వాడకంతో నిరాటంకంగా నీటి సరఫరా చేసుకుని, పం టలు పుష్కలంగా పండేందుకు ఎంతో ఉపయోగంగా ఉంటుం దని అన్నారు. ఏదైనా సంఘటనతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే, సోలార్ విద్యుత్ సరఫరాతో విద్యుత్ సమస్య ను పారద్రోల వచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంక్ ఛైర్మన్ కేశవరెడ్డి రాష్ట్ర టీడీపీ నాయకులు ఆలం నరసానాయుడు మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్ రెడ్డి ఆయకట్ట ఛైర్మన్ బోయ సత్యనారాయణ సింగిల్ విండో ప్రెసిడెంట్ గుర్రం లక్ష్మీనారాయణ చాకలి వెంకటేష్ మట్లగొంది సర్పంచ్ గాండ్ల రమేష్, మాసూల్ చంద్రమోహన్ మట్లగొంది నాగేంద్ర అట్టే రామాంజనేయులు చౌడప్ప బండి పరశురాం డీలర్ సత్యనారాయణ శివ మాసూల్ ప్రకాష్ మండల స్థాయి అధికారులు, కూటమి పార్టీ నాయ కులు,కార్యకర్తలు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ ను మంజూరు చెయ్యాలి

### ఆర్డిటి అభిమాన సంఘాలు డిమాండ్

**బొమ్మనహాల్ జులై 24 మనం న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆర్డిటి కి ఎఫ్సిఆర్ఏ ను మంజూరు చెయ్యాలని గురువారం మండల కేంద్రం లోని ప్రభుత్వ కళాశాల ఆవరణంలో విద్యార్థులతో కలిసి కేంద్ర ప్రభుత్వం కు పోస్ట్ జాబ్ కార్డులు రాసి, ఫ్లెక్సీ చేతబట్టి ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పేద బడుగు బలహీన వర్గాలకు ఎంతో ఆశరాగా నిలిచిన ఏకైక స్వచ్ఛంద సంస్థ ఆర్‌డిటి అని అన్నారు.గతం లో జిల్లా పంటలు పండక ఆర్థికంగా, ఇళ్ళు, మంచి విద్యా ఇలా ఎన్నో సమస్య లతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆర్డిటి సంస్థ వ్యవస్థాపకులు, పేదల పెన్నిధి మాంచు విన్సెంట్ ఫెర్రర్ ఫాదర్ ఆ కుటుంబాలకు ఓ పెద్ద కొడుకులా అండగా నిలిచారని గుర్తు చేశారు.ప్రభుత్వాలు చేయని అనేక పథకాలను సంస్థ ద్వారా పేదలకు ఆర్డిటి సంస్థ అందించి వారికి అండగా నిలిచింది. ఇళ్ళు లేని వారికి ఇళ్లు,పేద పిల్లకు మంచి విద్య, వితంతువులకు, బాలింతలకు ఇలా అందరికి వారి అవసరాల నిమిత్తం అన్ని విధాలా ఆదుకున్న సంస్థల్లో ఆర్ డిటి ఒకటి. కావున కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు తోనే ఎఫ్సిఆర్ఏను అమలు చెయ్య కుండా ఉందని మండిపడ్డారు. కావున ఇప్పటికైనా సంస్థ చేసిన అనేక కార్యక్ర మాలను కేంద్రం గుర్తించి వెంటనే మంజూరు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం కి అభిమాన సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు పోస్టు జాబ్ లను వ్రాసారు. ఈ కార్యక్రమంలోఆర్డిటిఅభిమానసంఘాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల భద్రతపై తల్లిదండ్రులే ముఖ్య పాత్ర పోషించాలి




- పిల్లల పెంపకంలో ఆడ ,మగ అనే తేడా ఉండకూడదు - ప్రతి ఒక్కరూ చెడుకు ఎంతో దూరంగా ఉండాలి
- మహిళల భద్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యంత కఠినంగా ఉన్నారు
- మహిళల సంక్షేమం భద్రత హక్కులపై నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి జులై 24 మనంన్యూస్** : ఆడపిల్లలు భద్రత విషయంలో తల్లిదండ్రులే ముఖ్యపాత్ర పోషించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. మహిళల సంక్షేమం ,భద్రత పై సత్యసాయి జిల్లా మహిళ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి సాయి ఆరామం లో మహిళలకు ,బాలికలకు నిర్వహించిన జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా చైర్ పర్సన్ రాయపాటి శైలజ , స్థానిక పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా ఎస్పీ రత్నా, ఆర్డీఓ సువర్ణ,ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బ్యానర్లో ఆటోగ్రాఫ్ కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళల సంక్షేమం భద్రత హక్కులపై జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పిల్లల పెంపకంలో మగ , ఆడ అనే తేడా వారిలో రాకుండా ఇద్దరు ఒక్కటే సమానం అనే భావన పిల్లల్లో కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే అన్నారు. బాలికలపై మీరు ఆడ వారు అని పురుషుల కంటే తక్కువగా ఉండాలని అనే విషయాలను పదేపదే ప్రస్తావిస్తూ వారి స్థాయిని తగ్గించే ప్రయత్నం చేయవద్దని హితవు పలికారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని గుర్తు చేశారు అందుకు ఉదాహరణగా రాజకీయ రంగంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్పీకర్ మీరా కుమారి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము , అంతరిక్ష యానంలో కల్పనా చావ్లా సునీత విలియమ్స్, క్రీడారంగంలో స్మృతి మందాన, మిథాలీ , దీప్తి, వంటి వారు పురుషుల కంటే ధీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. మన పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించాలని ఎంతో క్రమశిక్షణతో మెలిగే విధంగా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. సమాజంలో జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా మన పిల్లలు చెడుకు అలవాటు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. అంతేకాకుండా మహిళల భద్రతల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత కఠినంగా వ్యవహరించాలని ఇప్పటికే పోలీస్ శాఖకు సూచించినట్లు తెలిపారు. మహిళల హక్కులను కాపాడు కోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మహిళల హక్కులు భద్రత కోసం ప్రభుత్వం వివిధ మార్గాల ద్వారా పోలీస్ , ఐసిడిఎస్, ఇతర శాఖల సమన్వయంతో మహిళలపై నేరాలను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా తీసుకొచ్చిన శక్తి యాప్ మరియు పోలీస్ డయల్ నెంబర్ 112 , 1972 వంటి ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి మహిళలు రక్షణ పొందవచ్చని సూచించారు. గంజాయి మత్తు మద్యం వంటి వాటినీ పూర్తిగా నిర్మూలించడంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఈ విషయంపై పోలీస్ శాఖకు పూర్తిగా స్వేచ్ఛనిచ్చారని ఈ విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు. అందుకే రాష్ట్రంలో గంజాయి మత్తు పదార్థాలు బాగా తగ్గాయని గుర్తు చేశారు. గంజాయిలేని ఆంధ్ర ప్రదేశ్ కా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాల పైన అఘాయిత్యాల పైన ప్రభుత్వం కఠినంగా ఉందని ఎందుకు మహిళల సహకారంఎంతోఅవసరం అన్నారు. ఇలాంటి విషయాల్లో మహిళలు ,బాలికలు కూడా అత్యంత కఠినంగా వ్యవహరించాలని, అందుకు కూటమి ప్రభుత్వం, రాష్ట్ర పోలీసుల సహకారం ప్రజలకు ఉంటుందని సూచించారు.

- రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కామెంట్స్..జీవితంలో మహిళలు ఆనందంగా ఉండాలంటే చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ సూచించారు. చెడు వ్యసనాల బారిన పడి ఎంతో మంది మహిళలు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సాధించి వాటిని నిర్మూలించాలని ఉద్దేశంతో క్షేత్రస్థాయి నుంచి మహిళలకు ,బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ శాఖల ద్వారా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ అనేక మార్పులు తీసుకొచ్చారని పేర్కొన్నారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మహిళలు బాలికలు చిన్నారులపై అనేక ఆకృత్యాలు చోటు చేసుకుంటున్నాయని వీటిని క్షేత్రస్థాయిలో కొంత అరికట్టగలిగితే మంచి ప్రయోజనం ఉంటుందని పేర్కొన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ వాడకం వల్ల మంచి ప్రయోజనాలు ఉన్నప్పటికీ జీవితానికి నష్టం ఎక్కువ జరిగే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో సమాజాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా బాగా కష్టపడి చదివి సొంత కాళ్లపై నిలబడే స్థాయికి ఎదగాలని విద్యార్థులను కోరారు. సమాజంలో మహిళలపై వేధింపులు ఎక్కువయ్యాయని వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం అనేక భద్రత ఏర్పాట్లను చేస్తుందన్నారు. మహిళల విషయంలో చెడుగా ప్రవర్తించే వారిని అత్యంతకఠినంగా శిక్షించేలా పోలీస్ వ్యవస్థ ఆంధ్రప్రదేశ్లో అమలు చేస్తోందని గుర్తు చేశారు. మహిళలపై నేరాలు, గృహింస, పిల్లలపై ఆకృత్యాలు జరుగుతున్న నేపథ్యంలో వీటిని పూర్తిగా అరికట్టడానికి ప్రభుత్వం మహిళల రక్షణ విషయంలో పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. ఎందుకు మహిళల్లోతో పాటు ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియం చేసుకోవాలని మహిళలకు సూచించారు.

జిల్లా ఎస్పీ రత్నా కామెంట్స..మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం సూచన మేరకు పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటుందని ఎస్పీ రత్న వెల్లడించారు. శక్తి యాప్ ద్వారా మహిళలకు బాలికలకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఇప్పటికే 11 వేల మంది మహిళలు శక్తి ఆప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారని గుర్తు చేశారు. గంజాయి లేని ఏపీగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు పోలీస్ శాఖ కఠినమైన నిర్ణయాలను తీసుకొని నేరగాళ్ళపై ఉక్కు పాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీదేవి ,దిశ డి.ఎస్.పి ఆదినారాయణ ఎస్ బి సి ఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఐసిడిఎస్ మరియు మహిళలు బాలికలు తదితరులు పాల్గొన్నారు





## టేకులోడు గురుకులానికి వాటర్ ప్లాంట్ వితరణ

**చిలమత్తూరు, జులై 24, మనంన్యూస్:** మండల పరిధిలోని టేకులోడు క్రాస్‌లో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలకు సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను బహుకరించింది. వెయ్యి లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ప్లాంట్ ను 1లక్షా 70 వేల రూపాయలకు పైగా వెచ్చించి పాఠశాలకు వితరణ చేసింది. కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీగా సీసీఎల్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో డొనేట్ చేశారు. దీని ప్రారంభోస్థవాన్ని గురువారం పాఠశాలలో ఘనంగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ అధ్యక్షుడు, న్యాయవాది జే.ప్రతాప రెడ్డి హాజరయ్యారు. వాటర్ ప్లాంట్ కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాహితీ గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో ఎంతో కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో గురుకులం ప్రిన్సిపాల్ శోభారాణి, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నీ బిడ్డకు సీటు కావాలంటే నా పక్కలోకి రావాలి

### కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఓ టీడీపి నేత అనుచిత ప్రవర్తన

**అనంతపురం జులై 24 మనం న్యూస్ ప్రతినిధి** : నీ కుమార్తె కు కస్తూర్బా స్కూల్లో సీటు కావాలంటే నా పక్కలోకి రావాలని విద్యార్థిని తల్లిని ఓ టీడీపీ నేత అడిగాడు. ఈ సంఘటన కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలోని బ్రహ్మసముద్రంలో జరిగింది.బ్రహ్మసముద్రం మండలానికి చెందిన ఓ మహిళ తన కుమార్తెను కస్తూరిబా పాఠశాలలో చేర్పించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. అయితే సీటు లభించలేదు.దీనితో ఓ తెలుగుదేశం నేతను ఆశ్రయించింది. సీటు కావాలంటే రు. 10 వేలు ఖర్చవుతుందని చెప్పాడు. తాను అంత మొత్తం ఇచ్చుకోలేనని, తాను చాలా పేదరాలినని, తాను, తన భర్త కలసి కూలిపనులకు వెళ్తేనే తమ సంసారం జరుగుతుందని ఆమె చెప్పింది. ఇందుకు తెలుగుదేశం నేత మాట్లాడుతూ డబ్బు ఇచ్చుకోలేనప్పుడు తాను చెప్పినట్లు వింటే సీటు అదే వస్తుందన్నాడు. తాను ఏమి చేయాలని ఆమె అడిగితే, ఏమీ లేదు, తన పక్కలోకి వచ్చి సుఖాన్ని అందిస్తే ఒక్క సీటేమిటి, నీ కుమార్తెకుడ్రెస్‌కుట్టించి,ఖర్చులకు కూడా డబ్బులు యిస్తానని అతడు చెప్పాడు. ఇందుకు అమె నిరాకరించడమే కాక సీరియస్ అయ్యింది. దీనితో దేశం నాయకుడుతానుమాట్లాడినమాటకుఏమీఅనుకోవద్దని, పొరపాటుగా మాట్లాడానని సీటు వస్తుందిలే అని జారుకున్నాడు. ఇది సోషియల్ మీడియాలో వైరల్ కావడంతో పలు సంఘాల వారు పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అతడిపై తెలుగుదేశం అధిష్టానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చెయ్యాలి

### - ఒక్క పంటకు గిట్టుబాటుధర లేక రైతు కుదేలు - క్రాప్ ఇన్సూరెన్స్ ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలి



**గుత్తి రూరల్ జులై 24 (మనంన్యూస్) :** గుత్తి పట్టణంలో వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ జిల్లా అధ్యక్షుడు వై రాజశేఖర్ రెడ్డి గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి అందుకోవాలని, వైఎస్సార్సీపీ ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి మాజీ మండల కన్వీనర్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. అనంతపురం జిల్లాలో ఇప్పటికే పంటలు పండక రైతులు కుదేలయ్యారన్నారు.సరైన వర్షాలు లేక పంటలు ఇంతవరకు వెయ్యలేదు అర కోర పదునులో వేసిన పంటలు మొలకెత్తక రైతులు తీవ్రంగా నష్టపోయారు.ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి ఇరవైవేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈసంవత్సరం కూడా పంటలు వేయాలన్నా రైతులతో రూపాయి లేదు కనీసం ఎకరాలు పదివేలు పంట సహాయం చేయాలన్నారు. ఒక్క పంటకు గిట్టుబాటు ధర లేదు పండ్ల కాయగూరల తోటల రైతులు రెట్లు లేక తీవ్రనష్టాలపాలవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపిమాజీమండలకన్వీనర్ గోవర్ధన్ రెడ్డి, వైఎస్సార్సీపీమండల ఉపాధ్యక్షుడు రఘునాథ్ రెడ్డి,రైతు విభాగం నాయకులు రామరంగా రెడ్డి, గోపాల్ రెడ్డి వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.